తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

4 జూలై 2024

సంపుటి : 02

సంచిక : 31

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## తెలంగాణ పిసిసి చీఫ్ ఎంపిక వాయిదా

- ఏకాభిప్రాయం కుదరకపోవడంతో నిర్ణయం
- మంత్రివర్గ విస్తరణ కూడా వాయిదా

**తరంగాలు-న్యూఢిల్లీ,**

తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడి నియామకంతో పాటు మతం÷-రి వర్గ విస్తరణ కూడా తాత్కాలికంగా వాయిదా పడింది. కాంగ్రెస్ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోడంతో పిసిసి చీఫ్ ఎంపిక పక్రియను ఏఐసీసీ వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఈ విషయమై వారం రోజుల్లో మరోసారి చర్చించాలని పార్టీ పెద్దలు నిర్ణయించారు. కాంగ్రెస్ అగ్రనేతల పరస్పర అంగీకారం అనంతరం పీసీసీ అధ్యక్షుడిని నియమించే అవకాశం

-మిగతా 2 లో

# నల్లధనం, అవినీతిపై కఠినంగా ఉంటాం

- కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చాం
- అవినీతి పరులు చట్టం నుంచి తప్పించుకోలేరు
- మణిపూర్ అల్లర్ల బాధ్యులపై కఠిన చర్యలు
- రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో ప్రధాని మోడీ
- ప్రధాని ప్రసంగం మధ్యలో విపక్షాల నినాదాలు
- తీవ్రంగా మందలించిన ఛైర్మన్ ధన్‌కడ్
- నిరసనగా రాజ్యసభలో విపక్షాల వాకౌట్



**తరంగాలు-న్యూఢిల్లీ,**

దేశాన్ని పట్టి పీడిస్తున్న నల్లధనం, అవినీతి భూతాన్ని నాశనం చేసేందుకు మరింత కఠినంగా వ్యవహరిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యసభలో ప్రకటించారు. అందుకోసం తమ సర్కార్ కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా వీటి నుంచి అవినీతిపరులు తప్పించుకోలేరని హెచ్చరించారు.

-మిగతా 2 లో



## నేడు దేశవ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీలు బంద్

- నీట్, నెట్ పరీక్షల లీకేజీపై నిరసన
- సమగ్ర విచారణ చేపట్టాలని బంద్‌కు పిలుపు

న్యూఢిల్లీ, నీట్, నెట్ పరీక్షల లీకేజీపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ జులై 4న దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఎన్టీఏ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాపై నిరసన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో 65 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయి. కాగా, నీట్,

-మిగతా 2 లో




## విభజన చట్టంలో విలీన మండలాలు లేవు

- కుట్రపూరితంగా బిజెపి, బిఆర్ఎస్ ఎపిలో కలిపాయి
- ఈ మండలాల కోసం బిఆర్ఎస్ ఏనాడు పోరాడలేదు
- విలీన మండలాల కోసం హరీష్ రావు దీక్ష చేయాలి
- ప్రశ్నించే అధికారం బిఆర్ఎస్‌కు లేదు
- అధిష్టానం ఆదేశాలతో మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ నియామకం
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**తరంగాలు-హైదరాబాద్,**

ఏడు మండలాలు ఏపీలో విలీనం కావడానికి కారణం బీఆర్ఎస్సేనని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో ఏడు మండలాల విలీనం అంశం లేదన్నారు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాతే ఏడు మండలాలు ఏపీలో కలిపారని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష

-మిగతా 2 లో



## మహారాష్ట్రలో 'జికా వైరస్' పెరుగుతున్న కేసులు

- పెరుగుతున్న కేసులపై అప్రమత్తమైన కేంద్రం
- అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ

న్యూఢిల్లీ, మహారాష్ట్రలో 'జికా వైరస్' కేసులు పెరుగుతున్న దృష్ట్యా కేంద్రం అప్రమత్తమైంది. జూలై 1 నాటికి పూణేలో 6 జికా వైరస్ కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో వ్యాధికి సంబంధించిన కేసులు నమోదవుతున్న

-మిగతా 2 లో

# ఓటమితో దిప్పి తీసినట్లు అయ్యింది


- జిమ్మిక్కులతో ప్రజలను క్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్
- కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేసామన్న బాధలో ప్రజలు
- భారాసను తిరిగి గెలిపించాలన్న కోరుకుంటున్న తెలంగాణ
- త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వస్తాయి
- పలు జిల్లాల నేతల సమావేశంలో కెసిఆర్



**తరంగాలు-న్యూఢిల్లీ,**

దేశాన్ని పట్టి పీడిస్తున్న నల్లధనం, అవినీతి భూతాన్ని నాశనం చేసేందుకు మరింత కఠినంగా వ్యవహరిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యసభలో ప్రకటించారు. అందుకోసం తమ సర్కార్ కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా వీటి నుంచి అవినీతిపరులు తప్పించుకోలేరని హెచ్చరించారు.

-మిగతా 2



## ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

- మనీష్ సిసోడియాకు కూడా అదే వర్తింపు
- 25 వరకు పొడిగించిన రౌస్ అవెన్యూ కోర్టు

**తరంగాలున్యూఢిల్లీ,**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో జులై 25వ తేదీ వరకు కవిత, మనీష్ సిసోడియా కస్టడీ పొడిగిస్తున్నట్లు రౌస్ అవెన్యూ కోర్టు

-మిగతా 2 లో



## ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ వెనకడుగు

- రెండు లక్షల రుణమాఫీపై తప్పటడుగులు
- బిజెపి ఎంపి రఘునందన్ విమర్శలు

హైదరాబాద్, అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన

-మిగతా 2 లో

## రాష్ట్రంలో పాలన గాలికి వదిలేశారు

- పగాప్రతీకారాలతో విపక్షాలపై కేసులు
- మళ్లీ కెసిఆర్ వస్తేనే ప్రజలకు విముక్తి
- దుబ్బాకలో స్థానిక ప్రతినిధుల సన్మానంలో హరీష్ రావు



**తరంగాలు-మెదక్,**

రాష్ట్రంలో పరిపాలనను గాలికి వదిలేశారు.. ప్రతీకారం, పగమీద దృష్టి పెట్టారని కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు

-మిగతా 2 లో

## నేడు దేశవ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీలు బంద్

(మొదటి తరువాయి)

పరీక్షల లీకేజీపై పార్లమెంట్‌లో మోదీ సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, పీడీఎస్‌వో, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. నీట్, నెట్ మాత్రమే కాదు.. గత కొన్నేళ్లుగా అన్ని పరీక్షల పేపర్ లీకేజీల వల్ల విద్యార్థులు, అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యాశాఖపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. పరీక్షలు వారి జీవితాలకు సంబంధించినవని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని సూచించారు.మరోవైపు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జూలై 17న తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించగా.. ఆ రోజు తెలంగాణలోనే కాకుండా ఏపీలో కూడా సెలవు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాలకు కూడా ఈ సెలవు వర్తిస్తుంది. ఆ రోజు తెలుగు రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు సెలవు. అలాగే ఈ నెలలో మరో సెలవు కూడా రాబోతోంది. జులై 27న పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రానున్నాయి. ఎందుకంటే ఆ రోజు తెలంగాణ ప్రభుత్వం బోనాలు పండుగను పురస్కరించుకుని సెలవు ప్రకటించింది. తెలంగాణలోని ప్రధాన పండుగల్లో బోనాలు ఒకటి. 7 జూలై 2024న గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి మొదటి బోనం సమర్పించి బోనాలు ప్రారంభమవుతాయి. ఈ క్రమంలో జూలై 27వ తేదీని రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించారు. ఆ రోజు శనివారం మరియు మరుసటి రోజు జూలై 28 ఆదివారం. ఈ లెక్కన రెండు రోజుల సెలువు రాబోతోంది.

## మహారాష్ట్రలో 'జికా వైరస్' పెరుగుతున్న కేసులు

(మొదటి తరువాయి)

నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ బుధవారం అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. గర్భిణీ స్త్రీలకు జికా వైరస్ పరీక్షలు నిర్వహించాలని, జికా వైరస్ పాజిటివ్‌గా తేలితే తల్లుల పిండాల పెరుగుదలను పర్యవేక్షించడం ద్వారా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ రాష్ట్రాలనున కోరింది.ఇంటి ఆవరణలో ఏడిస్ దోమలు లేకుండా చూసేందుకు నోడల్ అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని, ఇందుకు హెల్త్ ఫెసిలిటీస్, ఆస్పత్రులు ఆదేశాలు జారీ చేయాలని సూచించింది. నివాస ప్రాంతాలు, కార్యాలయాలు, పాఠశాలలు, నిర్మాణ స్థలాలు, సంస్థలు మరియు ఆరోగ్య సౌకర్యాలలో కీటకాలు లేకుండా నిఘా పెంచాలని, నియంత్రణ కార్యక్రమాలనున తీవ్రతరం చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. జూలై 1న పూణెలో ఇద్దరు గర్భిణులు సహా ఆరుగురికి జికా వైరస్ సోకింది. నగరంలోని ఎరంద్‌వానే ప్రాంతంలో నాలుగు, ముంధ్వా ప్రాంతంలో రెండు కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ ఏడెస్ దోమ కాటు వల్ల వ్యాప్తి చెందుతుంది. ఇదే దోమ కారణంగా డెంగ్యూ, చికెన్ గున్యా ఇన్ఫెక్షన్లకు కూడా కారణమవుతుంది. 1947లో తొలిసారిగా ఉగాండాలో జికా వైరస్‌ని గుర్తించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలలో జికా వైరస్ పిండం ఎదుగుదల, మెదడు అభివృద్ధిపై ప్రభావం చూపిస్తుంది.

## తెలంగాణ పిసిసి చీఫ్ ఎంపిక వాయిదా

(మొదటి తరువాయి)

ఉన్నట్లు సమాచారం. పీసీసీ పదవి కోసం ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాస్కీ గౌడ్, ఎంపీలు బలరాంనాయక్, సురేశ్ షెట్కర్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్‌లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్కలు సైతం అధ్యక్ష పదవిని అడుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పీసీసీ అధ్యక్షుడి నియామకం తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే సిఎం రేవంత్ ఢిల్లీ చేరుకుని ఈ విషయంలో చర్చించారు. అయితే ఏకాభిప్రాయం తరవాతనే చర్చించాలన్న ఆలోచనతో వాయిదా వేసినట్లు సమాచారం.

## రాష్ట్రంలో పాలన గాలికి వదిలేశారు

(మొదటి తరువాయి)

పాల్గొని ప్రసంగించారు. ఏడు నెలల్లోనే పల్లెలు మురికి కూపాలుగా మారాయి. ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వలేదు. ఏడు నెలల నుంచి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేవు. నిధులు లేక గ్రామపంచాయతీలు ఆగమాగం అవుతున్నాయి. స్కూళ్లల్లో మిడ్ డే మీల్స్ కార్మికులకు జీతాలు లేవు. కరెంట్ బిల్లు కట్టలేదని ఓ స్కూల్‌కు కరెంట్ చేశారు. పాలనను గాలికి వదిలేశారు. ఎక్కడా చూసిన ఆత్మహత్యలు, హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుబంధుకు దిక్కు లేదు.. ఖమ్మం జిల్లాలో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో మరో రైతు పురుగుల మందు తాగేందుకు యత్నించాడు. పరిపాలను గాలికి వదిలేసి కేవలం ప్రతిపక్షాల మీద కేసులు పెట్టడం పనిగా పెట్టుకున్నారు. శాంతి భద్రతలు ఆగమయ్యాయి. రైతుబంధుకు దిక్కు లేదు. జులై వచ్చినా ఒక్క రూపాయి ఇవ్వకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జూన్ నెలలోనే రైతుబంధు ఇచ్చేవాళ్లం. రైతుబంధు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇప్పటికి చాలా చోట్ల వరి నాట్లు పడలేదు. కేవలం మూడు శాతం మాత్రమే వరి నాట్లు పడ్డాయని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ 200 పెన్షన్‌ను రూ. 2 వేలు చేసి ఇచ్చిండు. కాంగ్రెసోళ్లు పెన్షన్ల కింద రూ. నాలుగు వేలు ఇస్తమన్నరు. ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఇంటికి రెండు పెన్షన్లు అన్నారు అతీగతీ లేదు. మే, జూన్ నెల పెన్షన్లు బాకీ పడ్డారు. ఏప్రిల్ నెల పెన్షన్ జూన్ 25కు ఇచ్చారు. కల్యాణలక్ష్మి చెక్కులు ఏడు నెలల నుంచి రావట్లేదు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ బంద్ అయ్యాయి. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు రో÷–లడెక్కారు. ఎవర్నీ ఉద్ధరించారు మీరు. పరిపాలనను గాలికి వదిలేశారు..

# ఓటమితో దిష్టి తీసినట్లు అయ్యింది

(మొదటి తరువాయి)

తమపై మోదీ సర్కార్ ఈడీ, సీబీఐలను ప్రయోగిస్తోందని ప్రతిపక్షాలు కొంతకాలంగా తీవ్ర ఆరోపించడంపై ప్రధాని మోదీ తీవ్రంగా స్పందించారు. దర్యాప్తు సంస్థలు నిజాయితీగా పని చేస్తాయి. ఏ అవినీతిపరుడు చట్టం నుంచి తప్పించుకోలేడు. ఇది మోదీ గ్యారంటీ. అవినీతి, నల్లధనంపై నిలువరించేందుకు కఠినచర్యలు తీసుకునేందుకు మా ప్రభుత్వం దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని ఈ సందర్భంగా దేశ ప్రజలకు తెలియజేస్తున్నా. వాటి చర్యల్లో మా సర్కార్‌కు ఎలాంటి పాత్ర లేదు అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దిల్లీ మద్యం కుంభకోణాన్ని ప్రస్తావించిన మోదీ.. ఆమ్ ఆద్మీ పార్టీతో సహా కాంగ్రెస్‌పై మండిపడ్డారు. 'ఆప్ అవినీతికి పాల్పడింది. మద్యం కుంభకోణానికి తెర తీసింది. పలు కుంభకోణాలతో పాటు మరెన్నో దుశ్చర్యలకు పాల్పడింది. ఆప్ చర్యలపై కాంగ్రెస్ కూడా ఫిర్యాదు చేసింది. కానీ, ఇప్పుడు ఆప్‌పై చర్యలు తీసుకుంటే మోదీపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి అని ప్రతిపక్షాల తీరును దుయ్యబట్టారు.నాడు ఆప్ కుంభకోణాలకు సంబంధించిన సాక్ష్యాలను కాంగ్రెస్ మీడియా ముందు పెట్టిందని గుర్తు చేశారు. 'ప్రస్తుతం ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయి. ఆప్‌పై గతంలో హస్తం పార్టీ చెప్పినవి సత్యాలా లేక అసత్యాలా?దీనిపై కాంగ్రెస్ వివరణ ఇవ్వాలి అని ప్రధాని డిమాండ్ చేశారు. అవినీతి నిర్మూలనే ఎన్డీఏ లక్ష్యమని.. ఎన్నికల్లో గెలుపోట ములు తమకు ముఖ్యం కాదని పేర్కొన్నారు. గత ఏడాది మేలో మణిపూర్ లో చెలరేగిన హింసాకాండ దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. మణిపూర్ అల్లర్లపై ప్రధాని వివరణ ఇవ్వాలని మంగళవారం లోక్ సభలో ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. బీజేపీ మణిపూర్ లో హింసను ప్రోత్సహిస్తున్నాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీనిపై మోదీ బుధవారం రాజ్యసభలో మాట్లాడారు. మణిపూర్ లో శాంతి నెలకొల్పడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు.11వేలకు పైగా ఎఫ్ ఐఆర్ హింసకు కారణమైన వారిపై నమోదు చేశామని, అందులో 500 మందిని అరెస్ట్ కూడా చేశామని ఆయన తెలిపారు. మణిపూర్ సమస్యను రాజకీయం చేయడం మానేయండని ప్రధాని విపక్షాలపై మండిపడ్డారు. చాలా ప్రాంతాల్లో ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని మోదీ అన్నారు. హింసాత్మక సంఘటనలు తగ్గుముఖం పడుతున్నాయని వివరించారు. 2023 మేలో ఇంఫాల్ వ్యాలీకి చెందిన మెయిటీస్, కొండజాతి అయిన కుకీ వర్గాల మధ్య వర్గపోరు నడిచింది. దాదాపు ఇప్పటికీ వరకు ఆ అల్లర్లలో 200 మందికి పైగా చినిపోయారు. తాజాగా జూన్ లో కూడా మళ్లీ అక్కడ తెగలు ఘర్షణలకు దిగారు. అబాద్ధాలు చెప్పే వారికి నిజాన్ని వినే శక్తి లేదన్నారు ప్రధాని మోదీ. తమ ప్రభుత్వం పదేండ్ల పాలన పూర్తి చేసుకుందని, ఇంకా ఇరవై ఏండ్లు మిగిలే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాజ్యాంగాన్ని తాము గౌరవిస్తామని, రాజ్యాంగం వల్లే తాను ప్రధాన మంత్రిని అయ్యానని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వానికి రాజ్యాంగమే రక్ష అని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని మోదీ చెప్పారు. తమపై విపక్షాలు ఎంత విష ప్రచారం చేసినా ప్రజలు నమ్మ లేదని, తమకే పట్టం కట్టారని అన్నారు.

# విభజన చట్టంలో విలీన మండలాలు లేవు

(మొదటి తరువాయి)

చేయాలన్నారు. హరీశ్ రావు టైంపాస్ మాటలు బంద్ చేయాలని కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ చేసిన తప్పులు చెయ్యబోమని చెప్పారు. గత పదేళ్ల పాలనలో ఏడు మండలాలను తిరిగి రప్పించే విషయంలో ఏనాడూ కెసిఆర్ కొట్లాడలేదని అన్నారు. ఏడు మండలాలు పోవడానికి కారణం బీఆర్ఎస్, బీజేపీనే అని వ్యాఖ్యలు చేశారు. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలో ఏడు మండలాల ప్రస్తావన లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆర్డినెన్సుతో ఏడు మండలాలను ఏపీలో కలిపారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ విభజన సమయంలో ఈ అంశాలను తేలేదన్నారు. ఏడు మండలాల కోసం పోరాటం చేస్తానని అసెంబ్లీలో చెప్పిన కేసీఆర్ ఏమయ్యారని ప్రశ్నించారు. కేబినెట్ విస్తరణపై పూర్తిగా అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. పీసీసీ నూతన చీఫ్ విషయంలో కసరత్తు కొనసాగుతుందన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని వెల్లడించారు. పదిహేనేండ్లు తామే అధికారంలో ఉంటామని చెపుతున్న కేసీఆర్‌వి కల్లిబొల్లి కబుర్లే అంటూ విమర్శించారు. ఏపీలో కలిపిని ఏడు మండలాలను వెనక్కి తీసుకొచ్చిన తర్వాతే ఇతర విభజన సమస్యలపై ముందుకెళ్లాలని..దిగువ సీలేరు ప్రాజెక్టు తెలంగాణకు దక్కేలా చూడాలిని హరీశ్ రావు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.. రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని.. పుట్టింది బతకడానికి... చావడానికి కాదని అన్నారు. ఆత్మహత్య వెనుక ఎవరున్నారనే దర్యాప్తు కొనసాగుతోందన్నారు.భూ వివాదం కారణంగా ఆత్మహత్య చేసుకున్న రైతుకు న్యాయం చేస్తామని చెప్పారు. రైతు ఆత్మహత్యకు కారణమైన ఎవర్నీ వదిలిపెట్టబోమన్నారు. ఆత్మహత్య వెనక ఎవరున్నా విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. హరీష్ రావు కల్లిబొల్లి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ తప్పిదాలు ఆయన్ని వెంటాడుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రుణమాఫీపై బీఆర్ఎస్ డ్రామాలు ఆపాలన్నారు. త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ నల్లధనం,అవినీతిపై కఠినంగా ఉంటాంచేస్తామని చెప్పారు. గత సర్కార్ లక్ష కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రుణమాఫీపై మాటతప్పేది లేదన్నారు. తాము ప్రజలకు జవాబుదారీగా ఉంటామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. రైతు భరోసాపై కూడా కసరత్తు జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని చెప్పారు. ప్రజలు కట్టిన ప్రతీ పైసా రాష్ట్రాభివృద్ధికే ఉపయోగిస్తామన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేసిన భారాస నేతలు మమ్మల్ని రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు.

# నల్లధనం,అవినీతిపై కఠినంగా ఉంటాం

తమపై మోదీ సర్కార్ ఈడీ, సీబీఐలను ప్రయోగిస్తోందని ప్రతిపక్షాలు కొంతకాలంగా తీవ్ర ఆరోపించడంపై ప్రధాని మోదీ తీవ్రంగా స్పందించారు. దర్యాప్తు సంస్థలు నిజాయితీగా పని చేస్తాయి. ఏ అవినీతిపరుడు చట్టం నుంచి తప్పించుకోలేడు. ఇది మోదీ గ్యారంటీ. అవినీతి, నల్లధనంపై నిలువరించేందుకు కఠినచర్యలు తీసుకునేందుకు మా ప్రభుత్వం దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని ఈ సందర్భంగా దేశ ప్రజలకు తెలియజేస్తున్నా. వాటి చర్యల్లో మా సర్కార్‌కు ఎలాంటి పాత్ర లేదు అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దిల్లీ మద్యం కుంభకోణాన్ని ప్రస్తావించిన మోదీ.. ఆమ్ ఆద్మీ పార్టీతో సహా కాంగ్రెస్‌పై మండిపడ్డారు. 'ఆప్ అవినీతికి పాల్పడింది. మద్యం కుంభకోణానికి తెర తీసింది. పలు కుంభకోణాలతో పాటు మరెన్నో దుశ్చర్యలకు పాల్పడింది. ఆప్ చర్యలపై కాంగ్రెస్ కూడా ఫిర్యాదు చేసింది. కానీ, ఇప్పుడు ఆప్‌పై చర్యలు తీసుకుంటే మోదీపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి అని ప్రతిపక్షాల తీరును దుయ్యబట్టారు.నాడు ఆప్ కుంభకోణాలకు సంబంధించిన సాక్ష్యాలను కాంగ్రెస్ మీడియా ముందు పెట్టిందని గుర్తు చేశారు. 'ప్రస్తుతం ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయి. ఆప్‌పై గతంలో హస్తం పార్టీ చెప్పినవి సత్యాలా లేక అసత్యాలా?దీనిపై కాంగ్రెస్ వివరణ ఇవ్వాలి అని ప్రధాని డిమాండ్ చేశారు. అవినీతి నిర్మూలనే ఎన్డీఏ లక్ష్యమని.. ఎన్నికల్లో గెలుపోట ములు తమకు ముఖ్యం కాదని పేర్కొన్నారు. గత ఏడాది మేలో మణిపూర్ లో చెలరేగిన హింసాకాండ దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. మణిపూర్ అల్లర్లపై ప్రధాని వివరణ ఇవ్వాలని మంగళవారం లోక్ సభలో ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. బీజేపీ మణిపూర్ లో హింసను ప్రోత్సహిస్తున్నాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీనిపై మోదీ బుధవారం రాజ్యసభలో మాట్లాడారు. మణిపూర్ లో శాంతి నెలకొల్పడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు.11వేలకు పైగా ఎఫ్ ఐఆర్ హింసకు కారణమైన వారిపై నమోదు చేశామని, అందులో 500 మందిని అరెస్ట్ కూడా చేశామని ఆయన తెలిపారు. మణిపూర్ సమస్యను రాజకీయం చేయడం మానేయండని ప్రధాని విపక్షాలపై మండిపడ్డారు. చాలా ప్రాంతాల్లో ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని మోదీ అన్నారు. హింసాత్మక సంఘటనలు తగ్గుముఖం పడుతున్నాయని వివరించారు. 2023 మేలో ఇంఫాల్ వ్యాలీకి చెందిన మెయిటీస్, కొండజాతి అయిన కుకీ వర్గాల మధ్య వర్గపోరు నడిచింది. దాదాపు ఇప్పటికీ వరకు ఆ అల్లర్లలో 200 మందికి పైగా చినిపోయారు. తాజాగా జూన్ లో కూడా మళ్లీ అక్కడ తెగలు ఘర్షణలకు దిగారు. అబాద్ధాలు చెప్పే వారికి నిజాన్ని వినే శక్తి లేదన్నారు ప్రధాని మోదీ. తమ ప్రభుత్వం పదేండ్ల పాలన పూర్తి చేసుకుందని, ఇంకా ఇరవై ఏండ్లు మిగిలే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

## ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ వెనకడుగు

(మొదటి తరువాయి)

మీడియాతో మాట్లాడారు. 'కాంగ్రెస్ నేతలు కమిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన కాంగ్రెస్ హామీల అమలు ఏమైంది? డిసెంబర్ 9న రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు మ్యానిఫెస్టో మీద కూడా గౌరవం లేదు. తొలుత రుణమాఫీ అన్నారు. తొమ్మిది నెలలు కావొస్తున్నా రుణమాఫీ ఊసే లేదు. అభయహస్తం మ్యానిఫెస్టోలో వరి ధాన్యానికి రూ.2683 రూపాయల మద్దతు ధర ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది? డిసెంబర్ 9న రుణమాఫీ ఎందుకు చేయలేదు? ఇందిరమ్మ రైతు భరోసా ఎక్కడ? వడ్డీ లేని రుణం ఇస్తామన్నారు.. ఏమైంది? అంటూ ప్రశ్నలు కురిపించారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని భువనగిరిలో లక్ష్మీ నరసింహస్వామి, మెదక్‌లో ఏడుపాయల దుర్గమ్మ మీద సీఎం రేవంత్ రెడ్డి ఒట్లు వేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా కాంగ్రెస్ పాలకులు టైం పాస్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అడుగులు తడబడుతున్నాయి. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యేనాటికి మరో 15 మంది ఎమ్మెల్యేలను కాపాడుకోలేని పరిస్థితి భారాసలో నెలకొంది. మరో 15 నెలల్లో భారాస పార్టీ ఉంటుందా? అనే అనుమానం వస్తోంది.

## ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

(మొదటి తరువాయి)

వెల్లడించింది. ఈడీ కేసులో బుధవారంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జ్యూడిషిల్ కస్టడీ ముగిసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవిత, మనీష్ సిసోడియాను కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. తదుపరి విచారణ జూలై 25వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా గత మూడు నెలల నుంచి కవిత తీహార్ జైల్లో ఉంటున్నారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు రెండు రోజుల క్రితం తిరస్కరించిన సంగతి తెలిసిందే. సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో ఊరట ఇవ్వాలని, బెయిల్ మంజూరు చేయాలని కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను న్యాయస్థానం తిరస్కరించింది. సీబీఐ, ఈడీ వాదనలతో న్యాయస్థానం ఏకీభవిస్తూ బెయిల్‌ను ఇవ్వలేమని చెప్పింది. హైకోర్టు బెయిల్ తిరస్కరించిన నేపథ్యంలో కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నది. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంలో అరెస్టయి తిహాడ్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ దొరుకుతుందన్న ఆశలు అడియాసలుగానే మారుతున్నాయి.

# వైద్యాధికారులు అప్రమత్తతో ఉండాలి

**- వైద్యం కోసం వచ్చే వారికి భరోసా కల్పించండి**
**- నియోజకవర్గ వైద్యాధికారుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**



**పినపాక /తరంగాలు**

వానకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆస్పత్రులకు వచ్చే రోగులకు సేవలందించే విషయంలో నిత్యం అప్రమత్తతో ఉండాలనీ మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ వైద్యశాలలు భేష్ అనిపించుకునేలా పని చేయాలని ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు సూచించారు. మణుగూరు ప్రజా భవన్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ పి.హెచ్.సి, సివిల్, 100.పడకల వైద్యశాలల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

**-ఈ సందర్బంగా చర్చకు వచ్చిన అంశాలు.. ఆదేశాలు**

ఏజన్సీ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులై న టైఫాయిడ్, చికెన్ గున్యా, మలేరియా డెంగ్యూ, రోగాలు ప్రబలకుండా ఆశ వర్కర్లు, హెల్త్ సెంటర్లు, సబ్ సెంటర్లలో సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పల్లెల్లో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన మందులు తేప్పించుకోవాలని ప్రాణ నష్టాన్ని నివారించాలని సూచించారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లోని ఆల్లపల్లి, గుండాల మండలాల్లో రోగులను చికిత్సల నిమిత్తం వస్తె మెరుగైన వైద్యం అందించాలని ఏ రోగి మెరుగైన వైద్యం అందక ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాము అన్న ఆరోపణలు రాకూడదువైద్యులు హెల్త్ సెంటర్లు, సబ్ సెంటర్లు, పల్లె దవాఖన లని కో- ఆర్డినేషన్ చేసుకుంటూ సిబ్బంది గైర్హాజరును నిరోధిస్తూ వైద్యం అందించడంలో లోపాలు రాకుండా చూసుకోవాలి.మణుగూరు పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు, గుండాల, ఆల్లపల్లి మండలాల్లోని పిహెచ్సి ల స్థితిగతుల వివరాలతో పాటు ఆస్పత్రిలో ఉన్న ఆర్ ఓ ప్లాంట్, జనరేటర్ సమస్య తో పాటు గదులలో సౌకర్యాలు లేమీ, కావాల్సిన సిబ్బంది ఉన్న సిబ్బంది ఎంత మంది డిప్యూటేషన్ లో ఉన్నవారు, భవనాల్లో తాగు నీటి సమస్యలు, సివిల్ పనులు, కరెంట్ సమస్యలు తదితర వివరాలతో నివేదిక అందజేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో డయాలసిస్ కు వచ్చే రోగుల వివరాలు వారికి అవసరం అయిన సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. 20 నుంచి 25 వేల జనాభాకు ఒక పీహెచ్సీ ఉండాలని అలా లేని మండలాల్లో మంత్రులతో మాట్లాడి వెంటనే వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. రెవెన్యూ అధికారులకు ఆయా ప్రదేశాల్లో స్థల సేకరణ చేయాలి అని ఆదేశించారు. 108,104, మొబైల్ టీమ్ ఎప్పటికప్పుడు అలెర్ట్ గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వైద్యశాలకు రావాల్సిన గ్రాంట్లు రాకుండా పెండింగ్లో ఉన్నాయని దానివల్ల నిర్వహణ ఇబ్బందిగా మారిందని కొందరు వైద్యులు ఎంఎల్ఏ పాయం కి తెలుపగా ఎన్ని రోజులుగా రావడం లేదని రాకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ గ్రాంట్లు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రాజ్ కుమార్, 100 పడకల ఏరియా ఆసుపత్రి సూపరంటెండెంట్ సునీల్, డాక్టర్ లు శైలేష్, సంకీర్త, మనీష్ రెడ్డి, శృతి, మధు, రేవంత్, శివ ఉన్నారు.

## ఆధార్ సెంటర్లు ప్రారంభించాలి

**-మణుగూరు తహసీల్దార్ ను కోరిన కర్నె రవి**



**పినపాక /తరంగాలు**

మణుగూరు మండలంలో ఆధార్ కేంద్రాలు లేక ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సామాజిక కార్యకర్త కర్నె రవి తెలిపారు. విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెన్షన్ దారులు, రైతులు, సామాన్య ప్రజానీకం మండలంలో ఉన్న ఒకే ఒక ఆధార్ సెంటర్ నాలుగు నెలల నుంచి మూసి వేయడం జరిగింది ఆదార్ సెంటర్ లేక అశ్వాపురం , పినపాక మండలాలు చుట్టూ తిరగలేక సతమవుతున్నారని, ఈ విషయమై చొరవ చూపి తక్షణమే మీ సేవ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన మణుగూరు తహసిల్దార్ రాఘవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన తహసిల్దార్, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన సీఐ

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**



వరంగల్ గీసుగొండ సీఐగా జి.బాబులల్ బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ ఎల్.పవన్ కుమార్ ను టాస్క్ ఫోర్స్ వరంగల్ కు పంపడంతో ఆ స్థానంలో బాబులల్ ను నియమించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన బాధ్యతలుచేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అ క్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

# కార్మిక చట్టాలను రద్దు చేయాలి

**-రవాణా రంగ కార్మికులను రొడ్డున పడవేసే చర్యలు మానుకోవాలి**
**-ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:-** దేశవ్యాప్తంగా రవాణా రంగ కార్మికులను రోడ్డున పడవేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన న్యాయ సంహిత (హిట్ అండ్ రన్) చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ స్టేట్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ డిమాండ్ చేశారు.నగరంలోని రాపర్తి నగర్ గ్రౌండ్ లో జరిగిన ఆనంద్ భవన్ అడ్డా డ్రైవర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.మోడీ ప్రభుత్వం మోటార్ రవాణా బిల్లు లో సవరణలు చేసి అనేక ప్రమాదకరమైన విధానాలను ప్రవేశపెట్టిందని దీనితో డ్రైవర్ల పై తీవ్ర ప్రభావం కలిగించనిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు చనిపోతే దానికి డ్రైవర్ని బాధ్యుడిగా చేస్తూ 7 లక్షల జరిమానా, 10 సంవత్సరాల జైలు శిక్ష విధించే విధంగా చట్టాల్లో సవరణలు చేయడంతో డ్రైవర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కోబోతున్నారని తక్షణమే దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎ ప్రభాకర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ ,ఉపాధ్యక్షులు గయజ్ పాష,ప్రవీణ్ కమిటీ సభ్యులు పాష, అడ్డా ప్రెసిడెంట్ ఉపేందర్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలి





**-తిమ్మరాయన్పాడు రైతులకు చెందిన ప్రజావాణి అర్జీ ను స్వయంగా పరిశీలించిన కలెక్టర్.**
**-చెన్నారవుపేట మండలంలో ప్రభుత్వ పాఠశాల్లో అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శారదా సందర్శించారు. కలెక్టర్ విద్యార్థులతో విద్య బోధనపై ముచ్చటించారు. మధ్యాహ్న భోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలు తరగతులను పరిశీలిస్తూ సమర్ధ నిర్వహణకు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రతిరోజు పాఠశాలకు వచ్చి పరిశుభ్రం చేసేలా ఎంపీడీవోను ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో గుర్తించి చేపడుతున్న పాఠశాలకు సంబంధించిన అభివృద్ధి పనులన్నింటిని వారం రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. వారం రోజుల అనంతరం పాఠశాలను మళ్ళీ సందర్శిస్తానన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచి వాతావరణం, నాణ్యమైన విద్య అందిస్తేనే విద్యార్థులు శ్రద్ధతో చదువుకునే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని ఆమె కోరారుకలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసీల్దార్ ఫణి కుమార్, ఇంచార్జి ఎంపిడిఓ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం

చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయన్పాడు గ్రామంలో సర్వే నంబర్ 70 లో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను రైతులు కోరిన మేరకు, జిల్లా కలెక్టర్ స్వయంగా గ్రామంలో సందర్శించారు.సర్వే నంబర్ 70 అటవీ భూమి అని, నిబంధనల ప్రకారం ఈ భూమికి అసైన్మెంట్ పట్టాలు వర్తించవని స్థానిక తహశీల్దార్ కలెక్టర్ కు వివరించగా, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు రెవెన్యూ, అటవీశాఖ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ఈ భూమిలో దున్నుతున్న రైతులు, వారికున్న ఆధారాల వివరాలతో కూడిన పూర్తి నివేదిక పక్షం రోజుల్లో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ధరణి దరఖాస్తులను వేగవంతం గా పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**
**-చెన్నారవుపేట తహసిల్ కార్యాలయాన్నీ పరిశీలించిన కలెక్టర్**





**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా బుధవారం చెన్నారవుపేట తహసిల్ కార్యాలయాన్నీ సందర్శించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ధరణి రికార్డులను పరిశీలించారు. అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారదర్శకతతో క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ధరణి దరఖాస్తులను క్లియర్ చేయాలని, పెండింగ్ లేకుండా క్లియరెన్స్ వేగంగా జరుగాలని తహశీలుదార్ ను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ కృష్ణవేణి, తహసీల్దార్ ఫణి కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్ వితరణ

### -ఔదార్యాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థులు



**తరంగాలు న్యూస్ తొర్రూరు**
విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు తమ వంతు సహకారాన్ని అందించాలన్న సంకల్పంతో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల తొర్రూరు కు చెందిన 1989 – 1990 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వాటర్ కూలర్, క్రీడా సామాగ్రి బహుకరించి ఔదార్యాన్ని చాటుకున్నారు. పూర్వ విద్యార్థులంతా సమ్మేళనమై మిత్ర బృందం సహకారంతో పాఠశాలకు రూ.50వేల విలువ చేసే 100 లీటర్ల వాటర్ కూలర్, క్రీడా సామాగ్రిని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ బృందానికి అప్పగించారు. ఈ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు బైరి శ్రీనివాస్, వజినపల్లి శ్రీనివాస్, రూపిరెడ్డి కృష్ణారెడ్డి తోపాటు మిత్రులంతా సమిష్టిగా అందించిన ఆర్థిక సహకారంతో వాటర్ కూలర్, క్రీడా సామాగ్రిని కొనుగోలు చేసి పాఠశాలకు బహుకరించారు. విద్యాబుద్ధులను నేర్పి జీవన గమనాన్ని నిర్దేశించుకునే జ్ఞానాన్ని ప్రసాదించిన పాఠశాలకు తమ వంతుగా ఏదైనా సహకారం అందించాలన్న సంకల్పంతో, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల్లో సేవాస్ఫూర్తిని నింపాలన్న తలంపుతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కష్టపడి చదివిన ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదగారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ఇష్టంతో కష్టపడి చదువుకోవాలని సూచించారు. పాఠశాలకు తమ వంతు సహకారం అందించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుర్ర శ్రీనివాస్, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నాగవాణి, వజినపల్లి అనిల్ కుమార్, రావుల యాదగిరి, మారిపెల్లి రాజు, గద్దల బిక్షపతి, వెంకటరమణ, జి. శ్రీనివాస్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం) మండలంలో పలు అభివృద్ధి

### కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో బుధవారం పలు గ్రామల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సిద్ధాపురరాం గ్రామంలో యాదవ సంఘం భవనం,పల్లెర్ల గ్రామంలో మహిళ భవనం,రజక భవన నిర్మాణ పనులకు బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ వెల్మినేటీ సందీప్ రెడ్డి, స్థానిక ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పీటీసీ కొడిత్యాల నరెందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని అప్పుల ఊబిలో దించిన ప్రధాని మోడీ

### -సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తప్పుడు విధానాల కారణంగా దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ,దేశంలో 150 లక్షల కోట్ల రూపాయిల అప్పుల ఊబిలో కూరుకుపోయింది అని, మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా ప్రతి మనిషి పై లక్ష యాభై వేల రూపాయలు ప్రతి ఒక్కరి తలపై అప్పు వేస్తున్నారని ఆరోపించారు. బుధవారం సుందరయ్య భవన్ లో జరిగిన పార్టీ ఖమ్మం అర్బన్ రాజకీయ శిక్షణా తరగతులను శ్రీకాంత్ ప్రారంభం చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ మరోవైపు తీవ్రమైన అధిక ధరలు ప్రతి వస్తువుపై జిఎస్టి వేస్తూ రెండు రకాల దోపిడీని ప్రజల నుండి గుంజుకుంటున్నారని. ధరల పెరుగుదల కారణంగా ప్రజల జీవన విధానం క్షీణిస్తుందని 60 శాతం మంది ప్రజలకు పౌష్టికాహార లోపంతో ఉన్నారని 80 శాతం మంది ప్రజలకు వైద్య సౌకర్యాలు అందటం లేదని మరోవైపు కార్పొరేట్ గుత్తా పెట్టుబడుదారుల శక్తుల అనుకూలంగా ప్రభుత్వ రంగ సంస్థలను తాకట్టు పెడుతున్నారని దేశ సంపదను కారుచౌకగా కట్టబెడుతున్నారని 5 లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులను అమ్మేశారని మరోవైపు 12 లక్షల కోట్ల రూపాయలను పన్ను రాయితీ ఇచ్చి రద్దు చేశారని ఆరోపించారు ఈ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఆందోళనలు మరింతగా చేయవలసిన అవసరం వుంది అని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు . దేశంలో మత ఉన్మాదాన్ని పెంచే పనిలో మోడీ ప్రభుత్వం వుంది అని, రాబోయే కాలంలో మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరిగే రాజకీయ ఆందోళనల పార్టీ శ్రేణులను భాగస్వాములుగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, నాయకులు ఏస్ కె.మీరా సాహెబ్. బత్తిని ఉపేంద్ర మండల కార్యదర్శి అర్బన్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కుల చట్టాన్ని తుంగలో తొక్కుతున్న సింగరేణి అధికారులు

**-అడిగేవాడు ఎవడైతే మాకేంటి ఇచ్చేదేలే అహంకార ధోరణిలో సింగరేణి అధికారులు**
**-సెక్షన్ 8(1)( j) అర్థమేమిటి పి ఐ ఓ లు**
**-సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ కి సంబంధించి ఏ సమాచారం అడిగినా ఇవ్వడం కుదరదు అంటూ దరఖాస్తు తిరస్కరణ**
**-సామాజిక కార్యకర్త కర్నే బాబురావు**

**పినపాక /తరంగాలు**
సమాచార హక్కుల చట్టం నిబంధనల ప్రకారం మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ సివిల్ డిపార్ట్మెంటు లో ప్రజా ప్రయోజనాలకు సంబంధించి కొన్ని వివరాలు ఇవ్వవలసిందిగా కోరుతూ మణుగూరు కి చెందిన సామాజిక కార్యకర్త కర్నే బాబురావు




దరఖాస్తు చేశారు, దీనికి గాను సంబంధిత అధికారులు స్పందిస్తూ సింగరేణి జీఎం ఆఫీస్ పిఐఓలు ప్రజా ప్రయోజనం లేనిది సమాచార హక్కుల చట్టం సెక్షన్ 8(1) ( j) ప్రకారం ఇవ్వడం కుదరదు అంటూ సివిల్ డిపార్ట్మెంట్ కు చెందిన ఏజీఎం సమాధానం ఇవ్వటం గమనార్హం ,పి ఐ ఓ లు ఉండగా సివిల్ ఏ జియం ఏ విధంగా సమాధానం ఇస్తారు...? , పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఇవ్వవలసిన సమాచారం సివిల్ ఏజీఎం కి ఏ సంబంధం వాస్తవానికి సమాచార హక్కుల చట్టం ప్రకారం ఇవన్నీ పబ్లిక్ డొమైన్ లో ఉండాలి కనీసం అట్టి నిబంధనలు కానీ సాంప్రదాయాన్ని కానీ పాటించగా పోగా అట్టి వైఖరిపై దరఖాస్తు దారుడు ప్రశ్నించినా కూడా ఈ విధంగా తప్పుదోవ పట్టించే సమాచారం ఇవ్వడంపై సమాచార కమిషనర్ గారికి నేరుగా కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు చేస్తానని దీనిపై లీగల్ ప్రొసీడింగ్స్ పెట్టానని కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు.

# ప్రజాసేవలో వాసవీ క్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ వారు






**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ వాసవీ మాత పూజ ,గోపూజ, బుక్స్ ,గొడుగులు, మస్కులు ట్రాఫిక్ పోలీస్ వారికి చెట్లు నాటే , కార్యక్రమము బస్టాండ్లు చలివేంద్రం వద్ద ,అన్నదానం, ఎస్ ఎం భిక్షపమ్మ కుర్చీ అన్ని ప్రోగ్రామ్ డౌన్ టు డెస్క్ ప్రోగ్రామ్ ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ , ఇరుకుళ్ళ రామకృష్ణ సూచనలతో ,గవర్నర్ రాచర్ల కమలాకర్ , రీజనల్ చైర్మన్ మిట్టపల్లి రమేష్ సూచనలతో మిర్యాలగూడ వాసవీ క్లబ్ గ్రేటర్ వారు. ప్రోగ్రామ్ బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ ఈ సి ఆఫీసర్ తె ఢ్ల జవహర్ బాబు, ఐపిసి మిరియాల శత్రయ్య , ప్రెసిడెంట్ రేపాలశ్రీనివాస్ , సెక్రెటరీ గుండా మల్లయ్య ,కోశాధికారి. గొనుగుంటల జనార్ధన్, ఆర్ఎస్ నీలా ఆనంద్, జెడ్ సి లకుమారపు రమేష్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లకుమారపూ పాండరంగయ్య గారు, జిల్లా యువ జన విభాగం ప్రెసిడెంట్ గుండా నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ మంచుకొండ శ్రీనివాస్, పాంపాటి రామలింగయ్య, జాయింట్ సెక్రటరీ,ఉప్పలంచురమేశ్, సముద్రాల రవి, చారుగొండ్ల వేణు, వీకేఎస్పి ఇన్చార్జిఊ టుకూరు శ్రీనివాస్, స్కూల్ హెడ్మాస్టర్, పిల్లలు అందరూ పాల్గొని విజయవంతం చేసారు,అదే విధముగా తోపుదు బండి కూడా ఇవ్వడం జరిగింది.

# బాలల సంరక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
బాలల సంరక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. బాల కార్మికుల వెట్టిచాకిరి నుండి విముక్తి యే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా జులై 1వ తేది నుండి జులై 31వ తేది వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ 10వ విడత పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఆవిష్కరించారు. పోలీసు, వివిధ ప్రభుత్వ శాఖలు, ఇతర ప్రభుత్వ ఇతర ఎన్ జీవో సంస్థలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ



కమిషనరేట్ పరిధిలో బాల కార్మికులతో పాటు ,వేధింపులకు గురైన బాలలను గుర్తించడము, ఆశ్రమాలలో ఆచూకీ తెలియకుండా ఉన్న బాలలను గుర్తించి వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో అట్టి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకై పనిచేసి పిల్లల పట్ల ఎవరైనా కఠినంగా వ్యవహరించినట్లయితే వారి పైన తగిన చర్యలు చేపట్టాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం నందు అదనపు డీసీపీ రవి హనుమకొండ, వరంగల్, జనగాం జిల్లాలకు చెందిన బాలల సంరక్షణ సమితి చైర్ పర్సన్స్ దామోదర్, వసుధ, ఉప్పలయ్య, బాలల పరిరక్షణ అధికారులు ప్రవీణ్, రాజు, రవికాంత్ చైల్డ్ లైన్ కోఆర్డినేటర్స్ భాస్కర్, శ్వేత, ఎఫ్ ఎమ్ ఎమ్ సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్, బత్తుల కరుణ, డైరెక్టర్ సిస్టర్ సహాయ , షేర్ ఎన్జీవో ప్రతినిధులు శిరీష, వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ ఎచ్ టి యూ సిబ్బంది పసియోద్దీన్ , మల్లేష్, భాగ్యలక్ష్మి శ్రీనివాస్, రామారావు తో పాటు మూడు జిల్లాలకు చెందిన పోలీస్ మరియు లేబర్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 4న విద్యా సంస్థల బంద్ కు గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు

**-భూక్యా వీరభద్రం**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నీట్ పరీక్షను రద్దు చేసి, తిరిగి పరీక్షను నిర్వహించాలని, లీకేజీ పై సుప్రీంకోర్టు సిటింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని, రాష్ట్రాలకే పరీక్షలు నిర్వహించే అధికారం కలిపించాలని పలు డిమాండ్లతో విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ కు తెలంగాణ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల 24 లక్షల మంది విద్యార్థులు నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారాని



తెలిపారు. ఉన్నంత చదువుల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలు నిర్వహించడంలో ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం గతం నుండి తీవ్రంగా విఫలం అయిందని విమర్శించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేసి, గతంలో మాదిరిగానే మెడికల్ అడ్మిషన్లు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టేందుకు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యా సంస్థలో కూడా అనేక సమస్యలు ఉన్నాయని వాటిని కూడా ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ,ఈ నేపథ్యంలో విద్యా సంస్థల బంద్ కు గిరిజన సంఘం సంపూర్ణంగా మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. విద్యా సంస్థ బంద్ లో విద్యార్థి, యువజన సంఘాలతో పాటు గిరిజన సంఘం కార్యకర్తలు ,తండా స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు కోరారు. బంద్ కు విద్యాసంస్థలు, సహకరించాలని, ప్రజలు కూడా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని భూక్యా వీరభద్రం ఒక ప్రకటనలో కోరారు.

# జూలై 04న దేశ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

- దేశ విద్యారంగాన్ని అబాసుపాలు చేస్తున్న మోదీ.
- నీట్ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపించాలి.
- నెట్ రద్దు చేయడం ద్వారా నష్టపోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలి.
- దేశంలో పాఠశాలల మూసివేతను ఆపాలి.
- ప్రైవేట్, కార్పోరేట్ ఫీజులను నియంత్రణ చేయాలి.




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

ఎస్ ఎఫ్ ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు సైదా నాయక్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 04న భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు ఈ బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఆయన మాట్లాడుతూ దేశంలో మోదీ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని ,పేపర్ లీకులు, స్కామ్లు ,పరీక్షలు రద్దు ద్వారా దేశ ప్రతిష్టను అంతర్జాతీయంగా పరువు తీశారని నీట్ పేపర్ లీకైందనే నిజాలను బీహార్ ఎర్పాటు చేసిన సిట్ తెల్చిందని ,లీకైనట్లు నిందితులు అంగీకరించిన తర్వాత కూడా కేంద్రం విచారణ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. కవలం గ్రేస్ స్కోర్ కార్డు రద్దు చేసి వారికి పరీక్ష నిర్వహించి దీని నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. నీట్ పరీక్ష తో పాటు నెట్, నెట్ సిఐఎస్సిఆర్ పరీక్షలు రద్దుచేశారంటేనే విద్యా విధానం పట్ల చిత్తశుద్ధి అర్థం అవుతోంది అని తెలిపారు. దేశంలో నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారు అని విమర్శించారు. పాఠశాలల మూసివేతను నిరసనగా కెజి నుండి పిజీ వరకు విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు,మన రాష్ట్రంలో కూడా నీట్ లీకేజీ వల్లన విద్యార్థులు ర్యాంకులు మారి గందరగోళం ఏర్పడింది అని ,అత్యున్నత వైద్య విద్య అమ్మకానికి పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో కూడా ప్రైవేట్, కార్పోరేట్ ఫీజులు దందా నియంత్రణ చేయాలని విద్యాసంస్థల బంద్ జయప్రదం చేసి సహాకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు వదూద్ పాతని శ్రీను ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్ వేములపల్లి మండల కార్యదర్శి సంపత్ ,నగేష్ బాబు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# సంజీవని బాల సదనాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్ జిల్లా బ్యూరోతరంగాలు**

నర్సంపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సంజీవిని బాల సదనాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం రోజు ఆకస్మికంగా సందర్శించారు. సంజీవని బాల సదనంలో కలియతిరిగుతూ వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా అనాధ పిల్లలతో కలసి కలెక్టర్ భోజనం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూబాలసదనంలో బాల బాలికలకు వేరువేరు భవనాలు ఉన్నందున వెంటనే ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.కోల్పోయి అనాథగా మిగిలిన పిల్లలకు తాము ఉన్నామంటు హక్కున చేర్చుకోని అండగా నిలబడుతున్నాయని. బాలసదన ఆశ్రమం ఆడపిల్లలకు రక్షణతోపాటు నాణ్యమైన విద్యాభ్యాసాన్ని అందిస్తు తల్లిదండ్రుల కంటే ఎక్కువ స్థాయిలో పిల్లలకు ప్రేమను పంచుతూ అనాథ చిన్నారులకు అండగా నిలబడడమే కాక వారి జీవితానికి భరోసా కల్పిస్తున్నాయని అన్నారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ కృష్ణవేణి నర్సంపేట తాసిల్దార్ రాజేష్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, బాల సదనం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్టైల్ పార్క్ లో సదుపాయాల కల్పనకు చర్యలు








-పరకాలఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి..
-జిల్లా కలెక్టర్ సత్య శారదాతో కలసి అధికారులతో సమీక్షించిన శాసనభ్యులు.

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

టెక్స్టైల్ పార్క్ కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి ఆయన టీజిఐఐసి, రోడ్ల భవనాలు, నీటిపారుదల, నీటిపారుదల, అటవీ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వరంగల్ జిల్లా పర్యటనలో మెగా టెక్స్టైల్ పార్క్ సందర్శన సందర్భంగా ముఖ్యమంత్రి టెక్స్టైల్ పార్క్ కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులకు 100 గజాల స్థలంలో అన్ని వసతులతో కూడిన ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రకటించిన దృష్ట్యా చర్యలు తీసుకోవాలన్నారు.వరద ముంపు నివారణకు ఇదివరకు టెక్స్టైల్ పార్కు వద్ద నిర్మించిన రిటైన్ వాల్ వల్ల వరద చేరకుండా నివారించవచ్చు, లేనిచో మరో రిటైన్ వాల్, బ్రిడ్జి ఏర్పాటుకు ప్రతిపాదించాలన్నారు. వరద నీటిని కాలువల ద్వారా సమీప ఎలుగురు రంగంపేట చెరువులోకి పంపించేలా ప్రతిపాదన సిద్ధం చేయాలని అన్నారు. భూ నిర్వాసితులకు100 గజాల ప్లాట్లు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుటకు, నిర్మించే కాలనీకు, టెక్స్టైల్ పార్కు కు మిషన్ భగీరథ ద్వారా చలివాగు నుండి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు 45 కిలోమీటర్ల మేర పైపులైన్ వేయడం జరిగిందని, పనుల్లో వేగం పెంచి ఆగస్టు లోగా నీరు అందించాలన్నారు.మేజర్ గ్రామపంచాయతీగా గుర్తించుటకు చర్యలు చేపట్టాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.భూ నిర్వాసితులకు ఇప్పటివరకు 1350 ఎకరాలు సేకరించామని, పైలాన్ ప్రక్కకు గల మరో 45 ఎకరాలు సేకరించి 1233 ప్లాట్లు కు పట్టా పత్రాలు అందించి మౌలిక సదుపాయలు కల్పించాలని రెవిన్యూ, టిజిఐఐసి అధికారులను కోరారు.వన మహోత్సవంలో భాగంగా టెక్స్టైల్ పార్క్ లో ప్రణాళికబద్ధంగా పెద్ద ఎత్తున అనువైన మొక్కలు నాటుటకు సహకరించాలని అటవీ శాఖ అధికారులకు సూచించారు. పార్క్ లో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ సమావేశంలో ఆర్డిఓ కృష్ణవేణి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారి ఖాసిం, మిషన్ భగీరథ ఈ ఈ మాణిక్ రావు , జిల్లా ఉద్యనవనాల అధికారి శ్రీనివాసరావు, ఎఫ్ ఆర్ ఓ సదానందం, నీటి పారుదల శాఖ ఏఈఈ విజయలక్ష్మి, తాసిల్దార్లు రాజ్ కుమార్, రియాజుద్దీన్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఇన్స్ స్పెక్టర్లు






**వరంగల్ జిల్లాబ్యూరోతరంగాలు**

మహిళా పోలీస్ స్టేషన్ 2, వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్లుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సువర్ణ, రామకృష్ణ ఇన్స్ స్పెక్టర్లు బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. నీజాయితీ విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించాలని పోలీస్ కమిషనర్ నూతన ఇన్స్ స్పెక్టర్లుకు తెలిపారు.

## వరంగల్ బల్దియా ఇంచార్జ్ అసిస్టెంట్ కమీషనర్ గా భాధ్యతలు చేపట్టిన క్రిష్ణారెడ్డి



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయం అసిస్టెంట్ కమిషనర్ గా పదవీ విరమణ చేసిన అన్సార్ రషీద్ స్థానంలో బల్దియా ఏసీ బాధ్యతలు స్వీకరించారు క్రిష్ణారెడ్డి.విది నిర్వహణలో బల్దియా సిబ్బంది నిబద్ధతతో పనిచేసి నగర ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు ఆయన.ప్రతి విషయంలోను సమగ్ర విచారణ కలిగి ఉన్నప్పుడే ప్రభుత్వ అధికారి భాద్యతలు నిర్వర్తించినట్లుగా బావన ఉంటుందని అంటున్నారు బల్దియా ఇంచార్జ్ క్రిష్ణ రెడ్డి...ఇంటి నెంబర్లు,బిల్డింగ్ పర్మీషన్ల విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహారించాలని సూచించారు.ఇట్టి విషయంలో దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని నగర ప్రజలకు విగ్నప్తి చేసారు బల్దియా ఇంచార్జ్ క్రిష్ణారెడ్డి.

# రజకుల సామాజిక భద్రతకు ప్రత్యేకరక్షణ చట్టం కల్పించాలి

-తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య...
-తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో తొర్రూరు టౌన్ నూతన కమిటీ ఏర్పాటు




**తరంగాలు న్యూస్ తొర్రూర్**

రజకుల సామాజిక భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. బుధవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలో సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య ఆధ్వర్యంలోతొర్రూరు టౌన్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. తొర్రూర్ టౌన్ అధ్యక్షులుగా చింతల మధు, ఉపాధ్యక్షులుగా ఓరుగంటి ప్రవీణ్, కార్యదర్శిగా చింతల రాజు, కోశాధికారిగా చింతల సందీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ, నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ, రజకులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, దౌర్జన్యాలని, అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టానిరూపొందించాలని ప్రభుతానికి విజ్ఞప్తి చేశారు. లాండ్రీ వర్కర్స్ కు మోపైడ్ వాహనాలు ఇవ్వాలని ఉచిత విద్యుత్తుని 2 నుండి 4 ఎల్టి గా మార్చాలని ఈ సందర్భంగా అన్నారు. నూతనంగా ఎన్నికైన టౌన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున సంఘం అభివృద్ధియే ధ్యేయంగా, సంఘంలోని సమస్యలపై ఎల్లవేళలా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు గొల్లపల్లి వెంకటేష్, లొంక శ్రీకాంత్, చింతల ఉపేందర్, కొండ్రాతి రామకృష్ణ, సట్ల చరణ్ మరియు చింతల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు మోహన్ రెడ్డి



**తరంగాలు ఆలేరు ఆర్సీ**

ఆత్మకూరు ఎం మండల ప్రజా పరిషత్ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ వీడ్కోలు సన్మాన కార్యక్రమ మహోత్సవంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు మన్నెం మోహన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగానీ మల్లేశం,నాయకులు లోడి శ్రీశైలం, ఎలగందుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కార్యక్రమం విజయవంతం.

**- రైతుల అభిప్రాయాలనుస్వీకరించిన అధికారులు.**

**పినపాక /తరంగాలు**

పి ఎస్ ఎస్ పినపాక ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎం వి ఎస్ ఆర్ ఎస్ వర్మ అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం రైతుల నుండి రైతు భరోసా పై వారి అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వం వారికి తెలియ పర్చమని జిల్లా సహకార అధికారి ఆదేశాలను అనుసరించి బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి పినపాక మండలం లోని రైతులు సంఘ సభ్యులు సుమారు 450 మంది వరకు సమావేశం లో



పాల్గొన్నారు. రైతులు రైతు భరోసా పై వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు. రైతులు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకంగా అధికారులకు అందించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి చైర్మన్ వర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా సహకార అధికారి,ఎంపీపీ గుమ్మడి గాంధీ, పినపాక మండల వ్యవసాయ అధికారి ( ఎంఏఓ ),కరకగూడెం ఏవో చాటర్జీ మానిటరింగ్ ఆఫీసర్ కె . రమేష్ పాలకవర్గ సభ్యులు మద్దం సతీష్,జి సమ్మ య్య,కొమ్మ సత్యనారాయణ,చిట్టిమల్ల వెంకట నర్సు ఉమ్మడి పినపాక మండలం లోని ఏఈఓ లు పిఏసిఎస్ సెక్రటరీ కొంపల్లి సునీల్ గౌడ్ ,సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల ఆకలి చావుల నుండి కాపాడాలి

**-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నటువంటి చేనేత కార్మికులలో జియో ట్యాగింగ్ గల కార్మికులు దాదాపు 6వేల పైచిలుకు ఉన్నారు. వీరు పనులు లేక ఖాళీగా ఉన్నారు. గతంలో మాస్టర్ వీవర్స్ చేనేత కార్మికులకు పని కల్పించేవారు. రంగులు రసాయనాల యారన్ ధరలు విపరీతంగా పెరిగినందువలన మాస్టర్ వీవర్స్ వారికి గిట్టుబాటు ఆనందున పనులు చెప్పడం మానేశారు.ప్రభుత్వం గతంలో ఇచ్చి ఆపేసిన స్కీములు పునరుద్ధరణ చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకీ తమ ప్రతీ పాదనలతో కూడిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేసిన యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి జల్ది రాములు. వారు ప్రభుత్వ విప్ కి అందచేసిన వినతిపత్రంలోని డిమాండ్లు.1) చేనేత కార్మికులు తయారుచేసి వస్తువుల పై ఉన్న జీఎస్టీ రద్దు



చేయాలి .2) గత ప్రభుత్వం క్రిఫ్ట్ ఫండ్ స్కీం కింద ప్రతి చేనేత కార్మికుడు తన వంతుగా 1200 కాంట్రిబ్యూషన్ గా చెల్లిస్తే ప్రభుత్వం తన వాటాగా 2400 చెల్లించేది. ఈ స్కీమ్ సెప్టెంబర్ 2023 వరకు అమలులో ఉంది. అటు పిమ్మట బందు చేయడం జరిగింది. టి స్కీమ్ ను తిరిగి పునరుద్ధరణ చేయవలసినదిగా మనవి.

3) చేనేత అనుబంధ మహిళ కార్మికులకు కూడా క్రిఫ్ట్ ఫండ్ స్కీం కింద 800 కాంట్రిబ్యూషన్ చెల్లిస్తే ప్రభుత్వం తన వాటాగా 1600 చెల్లించేది.ఈ స్కీమును పునరుద్ధరణ చేయవలసిందిగా మనవి. 4) చేనేత మిత్ర స్కీం కింద గత ప్రభుత్వంలో సెప్టెంబర్ అక్టోబర్ నడుమ ప్రతి చేనేత కార్మికునికి 2000 చేనేత కార్మికురాలికి 500 ఇచ్చేవి ఇట్టి స్కీమును పునరుద్ధరణ చేయాలి.

5) సహకార సంఘాలలో పేరుకుపోయిన వస్త్రాలు కొనుగోలు చేసి బిల్లులు చెల్లించాలి. 6) చేనేత సహకార సంఘాలలో ఎన్నికలు నిర్వహించి గ్యాస్ కేట్ రద్దుచేసి సహకార సంఘాలని ఆదుకోవాలి.7) జియో టాగింగ్ ఉన్న ప్రతి చేనేత కార్మికునికి వర్క్ షెడ్లు నిర్మించుకోవడానికి 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయాలని దయార్ద్ర హృదయులైన మీరు మా చేనేత కార్మికుల యొక్క సమస్యలను పరిగణలోనికి తీసుకొని మమ్మల్ని కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నామని వినతిపత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ చేనేత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జల్ది రాములు,చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సుల్తాన్ పురుషోత్తం, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి వంగ బుచ్చి రాములు, కార్యదర్శి సుల్తాన్ కృష్ణమూర్తి, మండల కార్యదర్శి సుల్తాన్ శ్రీనివాస్ ,ఎలగందుల దేవదాస్, గర్దదాసు బాలయ్య తదితరులు పాల్గొని వినతి పత్రాన్ని అందజేశారు.

# ఐనవోలు జన్మనిస్తే వర్ధన్నపేట రాజకీయ పునర్జన్మనిచ్చింది

**-మార్నేని రవీందర్ రావు-టెస్కాబ్ ఛైర్మన్**



**వర్ధన్నపేట ప్రతినిధి తరంగాలు**

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వర్ధన్నపేట ఆధ్వర్యంలో రైతు భరోసా పై రైతుల సూచనలు,సలహాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రజల సహకారంతో రాజకీయంగా అంచలంచలుగా ఎదుగుతూ జడ్పీటీసీ,ఎంపీపీ,డీసీసీబీ చైర్మన్ నుండి రాష్ట్ర స్థాయి కి ఎదగడానికి వర్ధన్నపేట ప్రజలే కారణం ఎన్నటికీ మీ రుణం తీర్చుకోలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో జె.డి ఉషాదయల్,చైర్ పర్సన్ అరుణ,కమిషనర్ జోనా, పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా,కౌన్సిలర్స్,పాలకవర్గం రైతులు తదితరులు పాల్గొన్నారు...

# మండల ప్రజాప్రతినిధుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని జే ఏ ఎస్ గార్డెన్లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పదవి విరమణ పొందుతున్న జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలును వీడ్కోలు తెలుపుతూ వారిని ఉద్దేశించి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ,ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ఆత్మకూరు(ఎం) మండలాన్ని అభివృద్ధి కార్యక్రమాలలో ముందు ఉంచుతానని మీ అందరికీ మరొక్కసారి హామీ ఇస్తున్నాను. అదేవిధంగా ఐదు సంవత్సరాలు పదవి పూర్తి చేసుకున్న జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ పదవులు శాశ్వతం కాదు ప్రజాసేవయే శాశ్వతం అని అన్నారు. పదవి ఉన్న లేకున్నా వెనుకడుగు వేయకుండా అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి ప్రజల్లో మమేకమై అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో మీ అందరి సహకారంతో మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని ఎలక్షన్లో భాగంగా మీకు ఇచ్చిన హామీని నెరవేరుస్తానని బునాది గాని కాలువ పనులను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో పూర్తి చేస్తానని మరొక్కసారి మీ అందరికీ హామీ ఇస్తున్నాను. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత మన అందరి మీద ఉంది. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొరటికల్ గ్రామంలో పెద్దమ్మ గుడికి శంకుస్థాపన

**-ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చామకూర ఆంజనేయులు**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో బుధవారం రోజు ముదిరాజుల కులదైవం అయినా పెద్దమ్మ గుడికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ముదిరాజుల సంఘం అధ్యక్షుడు చామకూర ఆంజనేయులు ముదిరాజ్, ఉపాధ్యక్షుడు చామకూర పెంటయ్య ముదిరాజ్, కార్యదర్శి మురళీ, నారాయణ, శ్రీను, నరెందర్, ముత్తయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల కేంద్రంలో శ్రీరామలింగేశ్వరస్వామీ ఆలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజు బీజేపీ మండల అధ్యక్షులు గజరాజ్ కాశినాధ్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయకులు వట్టి పల్లి శ్రీనివాస్ హాజరుకావడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బండారు సత్యనారాయణ,కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు ఆంజనేయులు ,మండల కార్యదర్శి నర్సింహా,ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు మేడి సాగర్ ,ఎస్సీ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి మధు,బీజేవైఎం మండల అధికార ప్రతినిధి సూర్య,సోషల్ మీడియా కన్వీనర్ సాయి,బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,సీనియర్ నాయకులు స్వామి,ఎలాగందుల శ్రీనివాస్, పరకాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా డి సి హెచ్ ఎస్ గా

## కేసగాని రాజశేఖర్ గౌడ్ నియామకం

**తరంగాలు /ఖమ్మం టౌన్**

ఖమ్మం జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారిగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ కు ఇన్చార్జి బాధ్యతలు, అప్పగిస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.



## విలేఖరి తండ్రి ప్రధమ వర్ధంతిలో పాల్గొన్న

# టి జెయు జిల్లా అధ్యక్షులు షానూర్

**తరంగాలు ఆలేరు ఆర్సీ :**

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆలేరు మండల అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు తండ్రి అయిన చింతకింది వాసుదేవ్ ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో బుధవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితోపాటు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగాధరి శ్రవణ్, సీనియర్ పాత్రికేయులు,సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, జర్నలిస్ట్ కందోజు నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ సూచనలతో గుంతలు పడిన పాతగుట్ట రోడ్డుకు సీసీ ప్యాచ్ వర్క్





**-మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమందర్ గౌడ్**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రం నుండి పాత గుట్టకు వెళ్ళు రోడ్డంతా గుంతల మాయమైనందున రోడ్డుకు గతంలో ఎన్ని సార్లు మరమ్మత్తులు చేసిన మట్టి మరమ్మతులు నిలువలేదని కావున బుధవారం రోజు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సూచనల మేరకు అన్ని గుంతలలో కూడా సీసీ ప్యాచులు పోయడం మరియు పద్మశాలి సత్రం ముందు సిసి వేయడం మొదలు పెట్టిన యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ మరియు మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బబ్బురి శ్రీధర్ గౌడ్, బిట్టు హరీష్, ఆకవరం సాయి, నరసింహ, మరియు పాత గుట్టకు నడుపు టంగా కార్మికులు,దాతార్పల్లి గుల్లగుడిసెలు నడుపు ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాలనీ లో వైద్య శిబిరం.

**-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి.. వైద్యాధికారి దుర్గ భవాని.**





**పినపాక,/తరంగాలు**
పినపాక మండల పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ లో ప్రభుత్వ వైద్య అధికారి దుర్గ భవాని ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామాల్లో కలయ తిరుగుతూ పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహన కలిగించారు. ఐఆర్ఎస్ సర్వే చేయించారు. ఎన్టీఆర్ కాలానిలో 82 మంది ని పరీక్షించామని జ్వరబాధితులు ఎవరూ లేరని డయేరియా ఒకరికి ఉందని జలుబు దగ్గు వ్యాధులతో 19 మంది ఉన్నారని వారందరినీ పరీక్ష చేసి మందులు అందించామని అన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి దుర్గ భవాని మాట్లాడుతూ. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మురుగునీరు దోమల బెడద లేకుండా శుభ్రంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ వీరస్వామి, వెంకటేశ్వర్లు అరుణ, పవన్ వర్మ, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసిన సందర్భంగా వీడ్కోలు సమావేశం



**తరంగాలు ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల ప్రజా పరిషత్ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ మరియు ఎంపీటీసీ సభ్యులకు బుధవారం రోజు జన్నాయికోడే అమృతమ్మ శంకరయ్య గార్డెన్స్,ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పదవి ముగింపు వీడ్కోలు సన్మాన కార్యక్రమ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. విప్ మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదు అని పదవులు లేకపోయినను ప్రజలతో అనుబంధాలు శాశ్వతంగా ఉంటాయని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటు వారికి సహాయ సహకారాలు అందించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొని ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ ని, జడ్పీటీసీ కొడిత్యాల నరెందర్ గుప్తాని, ఎంపీటీసీ సభ్యులను పదవీవిరమణ సన్మానోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉపాధి హామీ అదనపు కార్యక్రమాధికారి బోడిగే రమేష్, ఈసీ సుంకరి శ్రీనివాస్, టీఏలు ఏగు మల్లేష్, దంతూరీ శ్రీశైలం, జమాండ్ల యాదిరెడ్డి, దొమ్మేటీక నిర్మల, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రావణ్ కుమార్, మజీద్,ఫీల్డ్ అసిస్టెంట్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగానీ మల్లేశం,నాయకులు లోడి శ్రీశైలం, ఎలగందుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అకాడమీ భవనాన్ని పరిశీలించిన మంత్రి పొంగులేటి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
రెవిన్యూ అకాడమీ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు .ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని గతంలో కోరిన స్థానిక నాయకులు కోరారు.వెంటనే కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, త్వరలోనే ఆర్డర్స్ వస్తాయని తదుపరి అడ్మిషన్లు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి పొంగులేటి ఆదేశించారు.మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న రెవిన్యూ అకాడమీ భవనాన్ని పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## క్రిష్ణవేణి స్కూల్ విద్యార్థి కి నేషనల్ మొదటి ర్యాంక్




**తరంగాలు ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం లోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కి చెందిన 8 వ తరగతి విద్యార్థిని జిట్ట ప్రీతిక రెడ్డి సెమ్స్ ఒలంపియాడ్ జాతీయ స్థాయి పోటీ పరీక్షలో నేషనల్ మొదటి ర్యాంక్ సాధించింది. 6 వ తరగతికి చెందిన సల్వా ఫాతీమా స్టేట్ మొదటి ర్యాంక్, మేధ శ్రీ, మనుశ్రీ, సౌమ్యలు స్టేట్ 5వ,8వ, మరియు 7వ ర్యాంక్ లు సాదించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో జరిగిన అభినందన సభలో ఈ విద్యార్థులకు జి ప్రభాకర్, తెలంగాణ సైన్స్ ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ చేతులమీదుగా అవార్డు ప్రధానం చేసి వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ రఘు అఖిల ప్రతీ సంవత్సరం నేషనల్ అండ్ స్టేట్ ర్యాంకులు సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు ఉదాహరణ అని పేర్కొన్నారు. భువనగిరి పట్టణం కీర్తి ప్రతిష్ఠలు దేశమంతా చాటిన విద్యార్థులను అభినదించారు.

## 4న విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయండి

**-ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పిలుపు**



**తరంగాలు /మహబూబాబాద్**
నీట్ పరీక్షలు రద్దు చేయాలని మరియు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ జులై 4వ తారీఖున జరిగే విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్, విజేస్ జిల్లా కన్వీనర్ ఇరుగు మనోజ్, పిడిఎస్ జిల్లా కార్యదర్శి భానోత్ దేవేందర్, ఏ ఐ వైఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో నీట్ పేపర్ లీకేజీ అయినా బిజెపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నీట్ పరీక్ష నిర్వహించే బాధ్యతలను కేంద్రం చేపట్టడం వల్ల నిరంతరాయంగా పేపర్ లీకేజీలపర్వం కొనసాగుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వ రాష్ట్రాలలో మాత్రం పేపర్ లీకేజీ ఎలా అవుతుందని ప్రశ్నించారు. పేపర్ లీకేజీ పైన మోదీ మౌనం వహించడం దేశానికి చాలా ప్రమాదకరమని అన్నారు. బిజెపి ప్రభుత్వం విద్యార్థినిల భవిష్యత్తుతో చెలగాటమాడుతుందని అన్నారు. నీట్ పరీక్షలు నిర్వహించే బాధ్యతల నుండి సంస్థ ను తప్పించి, ఆ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలు నిర్వహించే బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పాలని అన్నారు... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు బెల్లం చంటి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేకల వెంకటేష్ నాయకులు రాజేష్, వికాస్, శరత్ ,మనోజ్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## సిద్ధాపురం గ్రామంలో ఎస్డీఎఫ్ నిధులతో బీసీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన



**తరంగాలు ఆలేరు ఆర్సీ**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం సిద్దాపురం గ్రామంలో ఎస్డీఎఫ్ నిధుల (5.00 లక్షలు) నుండి బీసీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభసభ్యులు బీర్ల అయిలయ్య , జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్త , స్థానిక ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలోఘనంగా చకిలం శ్రీనివాస్ (పంతులు) 29 వ వర్ధంతి వేడుకలు






**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో చకిలం శ్రీనివాస్ 29 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు లయన్స్ క్లబ్ ద్వారాఉదయం అలహారం అందిచడంతో పాటు మున్సిపల్ కాంప్లెక్స్ నందు మధ్యహ్నం అన్నిదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చకిలం శ్రీనివాసరావు కుమారులు అనిల్ కుమార్, సుధీర్ కుమార్, హాజరయ్యారు.ఈ సంధర్భముగా అనిల్ కుమార్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలపరచడంలో ముఖ్యపాత్ర తన నాన్నగారైన చకిలం శ్రీనివాసరావు దే అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులందరూ తన నాన్న ద్వారా వచ్చిన వారేనన్నారు. ముఖ్యంగా 1983 లో కాంగ్రెస్ పార్టీ నుండి మిర్యాలగూడలో పోటీచేసి గెలవడమే కాకుండా ఎంతో మంది పేద ప్రజలను ఆదుకోవడం జరిగిందన్నారు.ముఖ్యంగా తిరునగరు గంగాధర్ అంటే చకిలం శ్రీనివాస్ రావు అని చకిలం శ్రీనివాస్ రావు అంటే గంగాధర్ అనే విధంగా గంగాధర్ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు పని చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులుపగిడి రాయల్ గయ్యయాదవ్, సీనియర్ నాయకులు రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రోశయ్య , యండి.ఖదర్, గంగాధర్, మలగం రమేష్, ఉదయ్ భాస్కర్, ఉబ్బపల్లి మధు,గోవిందరెడ్డి, లింగారెడ్డి, దుర్గారావు, వంశీ, రమేష్, మధు, కృష్ణ, అంజయ్య, రమేష్, బాబ్జీ, కొండలు, శ్రీను, నాగేందర్, కోలవెంకన్న, సంజీవ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే నా ప్రధాన కర్తవ్యం





**-నీతి నిజాయితీగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చెస్తాను**

**-నేను తప్పు చేయను ఎవరిని తప్పు చేయనివ్వను**

**-ప్రతీ ఒక్కరూ ప్రజలకు జవాబుదరిగా ఉండాల్సిందే**


**-మండలానికి చెందిన 101మంది కల్యాణ లక్ష్మి, 6గురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కడియం**

తరంగాలు ప్రతినిధిజఫర్గడ్ :
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా మండలానికి చెందిన 101మంది లబ్ధిదారులకు 1కోటి 01లక్ష 11వేల 716 రూపాయల విలువగల చెక్కులను అలాగే 6గురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 1లక్ష 37వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. అనంతరం మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పదవి కాలం ముగుస్తున్న ఎంపిటిసిలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరే విధంగా కొత్త పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 7లక్షల కోట్ల అప్పులు చెసిందని,ఆదాయానికి మించిన అప్పులు తేవడం వాళ్లే ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. ఆగస్టు 15లోపు రుణ మాఫీ జరుగుతుందని అన్నారు. ఎంపిటిసిలు పదవి కాలం ముగుస్తుందని బాధపడవద్దని, పదవిలో ఉన్నా లేకున్నా సేవ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ సూచించారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే నా ప్రధాన కర్తవ్యమని నీతి, నిజాయితీగా పని చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అధికారులు కూడా అంతే నిబద్దతతో పని చేయాలనీ సూచించారు. నేను తప్పు చేయను, తప్పు చేయనివ్వని స్పష్టం చేశారు. తప్పు చేయాలనే ఆలోచన ఉన్న వాళు ్ళ వేంటేనే వెళ్లిపోవాలని, ఒకవేళ నా ద్రుష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని పేర్కొన్నారు. మండలంలో చాలా రోడ్లు అద్వానంగా ఉన్నాయని, త్వరలోనే రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. జఫర్గడ్ నుండి సూరారం రోడ్డుతో పాటు మండల కేంద్రంలో 3కోట్లతో నూతన మండల కార్యాలయ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్యా, పేద ప్రజలకు మరుగైన వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించాలనే లక్ష్యం ముందుకు వెళ్తున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్ ,జడ్పిటిసి బేబీ శ్రీనివాస్ కనకయ్య, పార్ట్స్ చైర్మన్ కర్ణాకర్ రావు, ఎమ్మార్వో ఆంజనేయులు, ఎంపీడీవో సుమన్, ఎంపీటీసీలు వెంకటస్వామి, శివయ్య, దేవేందర్, స్రవంతి, సంధ్య, లచ్చమ్మ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్య పై సమగ్ర దర్యాప్తు జరపాలి

**-బోజెడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**







తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:-
రెవెన్యూ ఆఫీసులు చుట్టూ తిరుగుతూ ఆత్మహత్య చేసుకున్న చింతకాని మండలం పోద్దుటూరు గ్రామ రైతు బోజెడ్ల ప్రభాకర్ ఆత్మహత్య పై సమగ్ర దర్యాప్తు జరపాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో ప్రభాకర్ మృతదేహాన్ని సిపిఎం, తెలంగాణ రైతు సంఘం నాయకత్వం నున్నా నాగేశ్వరరావు,బొంతు రాంబాబు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఎం మండల కార్యదర్శి మదుపల్లి గోపాలరావు, మాజీ కార్యదర్శి వత్సవాయి జానికి రాములు,గడ్డం విజయ్ తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు . ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గ్రీవెన్స్ కు వచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డ రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికం గా అందుకోవాలని విజ్ఞప్తి చేశారు రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించి ఉంటే రైతు ఆత్మహత్య జరిగే అవకాశం లేదని అన్నారు.

# నీట్ పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

**-ఈనెల 4న విద్యాసంస్థల బంద్ పిలుపు**

**-బందును విజయవంతం చేయాలి**



తరంగాలు న్యూస్ /నర్సింహులపేట :
నిట్ పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నిట్ పరీక్షలో కేంద్ర ప్రభుత్వ నిర్వాణ వైఫల్యం కారణంగా, నీట్ స్కాం పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వివిధ విద్యార్థి సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పలు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, విజ్ఎస్, ఏఐపీఎస్యు, పివైసి, డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పి వై ఎల్, వైజేఎస్ పలు విద్యార్థి సంఘాలు ఐక్యంగా జులై 4న నిర్వహించే బంద్ ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్ మాట్లాడారు. బంద్ కి జిల్లాల్లోని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు విద్యార్థి సంఘాల నాయకులు బల్లెం చంటి, నర్సింహులపేట మండల అధ్యక్షుడు ఆవుల దిలీప్ కుమార్, పట్ల మధు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఆర్ ఆరోగ్య రక్ష వాహనం

**-గర్భిణీ స్త్రీల శ్రీరామరక్ష -బి ఎల్ ఆర్ బ్రదర్స్**




తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
వేములపల్లి పల్లి మండలం కామేపల్లి గూడెం గ్రామానికి చెందిన గర్భిణీ మహిళ అనిత ని వారి కుటుంబ సభ్యులను మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రి నుంచి బిఎల్ఆర్ బ్రదర్స్ ఆరోగ్య రక్ష వాహనంలో సురక్షితంగా వారి స్వగృహానికి తీసుకెళ్లడం జరిగింది.. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య రక్ష అంబులెన్స్ ద్వారా ఎంతోమంది పేదింటి ఆడపడుచులకు అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుంది అని కృతజ్ఞతలు తెలిపారు.

# వికలాంగుల హక్కుల కొరకు కలెక్టరేట్ ముట్టడి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముఖ్యంగా కేదార్ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కు పెన్షన్ వాటా శాతం లో 300 రూపాయలు మాత్రమే 300 రూపాయలు మాత్రమే కేటాయించడం జరుగుతుంది అలాంటి కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల గురించి మాట్లాడటం సిగ్గుచేటు కేంద్ర ప్రభుత్వం 300 నుండి 3000 వరకు పెన్షన్ వాటన్ని కేటాయించాలి రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే అసెంబ్లీ ఎన్నికల సమయంలో దివ్యాంగుల గురించి మేనిఫెస్టో కేటాయించిన విషయాలను పూర్తిస్థాయిగా మర్చిపోయింది దివ్యాంగులకు ఇస్తామన్న 6000 వెంటనే కేటాయించాలి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి మరియు దివ్యాంగుల ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగ భర్తీలను వెంటనే కేటాయించాలి పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా దివ్యాంగుల పెన్షన్ పెంచాలి దివ్యాంగుల వివాహ పారి తోషిక బహుమతి వెంటనే కేటాయించాలి దివ్యాంగుల సమస్యలు ఏమైనా ప్రత్యేకంగా చూసుకోవడానికి వారికి ఒక సపరేటు కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి అని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దన్వన్ నాగరాజు ఖమ్మం జిల్లా అధ్యక్షు లు మాట్లాడడం జరిగింది.

# ఐజి కార్యాలయానికి అశ్వరావుపేట సిఐ అటాచ్

**-తరంగాల దినపత్రికలో ప్రచురించిన కథనంపై స్పందించిన ప్రభుత్వం,**



తరంగాలు/ఖమ్మం టౌన్
అశ్వరావుపేట ఏస్ ఐ, శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య యత్నం కు కారణమైన సీఐ పై బదిలీ వేటు, బదిలీచేసిన రాష్ట్ర డిఐజి , ఐ జి , జిల్లా ఎస్పీ ,కి అంబేద్కర్ యువజన సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి అట్టడుగు బడుగు బలహీన వర్గాల ఉద్యోగులకు అండగా ప్రభుత్వం నిలబడాలని అంబేద్కర్ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ ,దమళ్ళ సత్యం, శ్రీను ఈ సందర్భంగా తెలియజేశారు,

## ఆశ్వారావుపేట
# సీఐ జితేందర్ రెడ్డి బదిలీ

**-ఐజీ ఆఫీసుకు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఇటీవల ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ను వేధింపులకు గురిచేసినట్లు సీఐ జితేందర్ రెడ్డిపై అభియోగాలు

# ప్రజల గుండెల్లో పదిలంగా పార్లి శారోన్ సేవలు



తరంగాలు ప్రతినిధి/వరంగల్:

అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ అన్నారు.బుధవారం దేశాయిపేటలో డాక్టర్ పార్లీ షారోన్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం, వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ జన్ను అహరోను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ఏసిపి నందీరా నాయక్ విచ్చేసి మాట్లాడుతూ డాక్టర్ పార్లీ షారోన్ తల్లిదండ్రులైన జన్ను ఆరోను క్రాంతి లు తమ కూతురిని మంచిగా చదివించి డాక్టర్ను చేశారని,ప్రమాదవశాత్తు తాను మన మధ్యలో లేకపోవడం బాధాకరమని అన్నారు .కూతురు జ్ఞాపకార్థం మర్చిపోకుండా ఎప్పుడు ప్రజల్లో ఉండేందుకు సేవా కార్యక్రమాలు చేయడం మంచి పరిణామం అని వారి కుటుంబాన్ని ఏసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సురేష్ కుమార్ జోషి, కావటి కవిత రాజు యాదవ్, పాస్టర్ సుభాష్, డాక్టర్ మనోహర్, ఓయాసిస్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జన్ను పరంజ్యోతి, పల్ రత్న రవిరాకుల స్ఫూర్తి, డాక్టర్ ఆశ ,డాక్టర్ జయరాజు,దేశాయిపేట పట్టణ ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ కోఆర్డినేటర్ జన్ను కోర్నెలు, పాల్గొనగా దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 12వ డివిజన్ కార్పొరేటర్ కాబట్టి కవిత రాజు యాదవ్ పాల్గొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మానవ మనుగడ సాధ్యమైతుందని ప్రతి ఒక్కరు చెట్లను పెంచితేనే ప్రాణవాయువు అందరికీ పుష్కలంగా లభిస్తుందని ప్రతి ఒక్కరు చెట్టు నాటరని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు ,నిశాంత్, జీవన్ ,చక్రపాణి ,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలోఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు










తరంగాలు /సంగెం

మండలం ఆశాలపల్లి గవిచర్ల రోడ్ లోని కూచన గార్డెన్స్ లో బుధవారం గత స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ఎంపీటీసీలుగా, ఎంపీపీగా, జడ్పిటిసి గా, గెలిచిన సభ్యులు ఐదు సంవత్సరాల పదవి కాలాన్ని నేటితో పూర్తి కావడంతో వారికి పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం సంగెం ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని వారిని సత్కరించారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని బలాల కంటే ప్రజాబలం గొప్పదని,కాంగ్రెస్ పార్టీ ప్రజాబలంతో రాష్ట్ర సంక్షేమ పాలన అందిస్తుందని అన్నారు. మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి, విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు అందరికీ శు భాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మండల పరిధిలోని అనేక గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసామనీ ఎంఎల్ఏ తెలిపారు.ప్రజా జీవితంలో ఒకసారి నిలిచిన తర్వాత అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసేటోళ్లే నిజమైన రాజకీయ నాయకులని అన్నారు .భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఎంపీపీ, ఎంపీటీసీలు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఘనంగా సన్మానించారు రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కొంచెం కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయన్నారు .రాజకీయ నాయకులు ప్రజలకు సేవ చేస్తూ,రాజకీయ ప్రస్థానంలో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందుతూ, పదవులకు వన్నె తేవాలని ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, వివిధ గ్రామాల ఎంపీటీసీలు,కో ఆప్షన్ మెంబర్ మాన్ సూద్ అలీ,ఎంపీడీవో రవీందర్,ఎమ్మార్వో రాజ్ కుమార్ , మండల ఏఈలు, ఏపి ఎం కిషన్, ఏవో యాకయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మండల నాయకుడు నరహరి, మండల ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు ఆఫీస్ సీసీలు, వివిధ గ్రామాల నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెక్రటేరియట్ లో మంత్రి కోమటిరెడ్డి ఆకస్మిక తనిఖీ



తరంగాలు న్యూస్ /హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని సెక్రటేరియట్ లో ఈరోజు మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి,ఆకస్మికంగా ఆర్ అండ్ బీ సెక్షన్‌లో తనిఖీలు చేశారు. సెక్రటేరియట్‌లో ఉద్యోగుల పనితీరు గురించి తెలుసు కోడానికి వెళ్లిన మంత్రి.. అక్కడ పరిస్థితి చూసి నిర్ఘాంతపోయారు. ఆర్ అండ్ బీ సెక్షన్‌లో ఆకస్మిక తనిఖీలు చేసిన ఆయనకు.. ఖాళీ కుర్చీలే దర్శనమి చ్చాయి. సమయం దాటిపోయినా చాలా మంది ఉద్యోగులు ఆఫీసుకు రాకపోవడంతో మంత్రి వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణంగా ఉద్యోగులు ఉదయం 10 గంటలకు కార్యాలయాలకు హాజరు కావాల్సి ఉంటుంది. కానీ, సెక్రటేరియట్ ఉద్యోగులు మాత్రం 11 గంటలైనా రాకపోవడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడ్డారు.11 అయినా రాలేదు.. మళ్లీ 6గంటలకు వెళ్లిపోతారు.. మధ్యలో ఆఫ్ అంటూ మంత్రి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతోపాటు పలు వివ రాలను మంత్రి కోమటిరెడ్డి అడిగి తెలుసుకున్నారు.. కొన్ని విషయాలపై అధికా రులు స్పందించకపోవడంతో మీ వివరాలు మీకు కూడా తెలియదా అంటూ ఫైర్ అయ్యారు. ఇకపై ఉద్యో గులు సమయపాలన పాటించాలని.. ఇలా అయితే కుదరదంటూ వార్నింగ్ ఇచ్చారు...

### కొత్తగూడెం ఓఎస్డిగా బాధ్యతలు స్వీకరించిన

# పరితోష్ పంకజ్ ఐపిఎస్

**-భద్రాచలం ఏఎస్పీ గా భాధ్యతలు స్వీకరించిన అంకిత్ కుమార్ సంక్వార్ ఐపిఎస్**



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి :

ఇటీవల తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జరిగిన బదిలీల ప్రక్రియలో భాగంగా భద్రాచలం ఏఎస్పీగా పని చేస్తున్న పరితోష్ పంకజ్ ఐపీఎస్ పదోన్నతి పొంది కొత్తగూడెం ఓఎస్డిగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు .అదేవిధంగా జనగాం ఏఎస్పీగా పని చేస్తున్న అంకిత్ కుమార్ సంక్వార్ ఐపిఎస్ బదిలీపై భద్రాచలం ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది.అనంతరం ఈ ఇరువురు అధికారులు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలను అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన అధికారులు ఇద్దరిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అభినందించారు.

# ఖమ్మం జిల్లా డి సి హెచ్ గా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ గౌడ్ కు శుభాకాంక్షలు

**-పొంగులేటి మంత్రి కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**



తరంగాలు /ఖమ్మం టౌన్

ఖమ్మం జిల్లా డి సి హెచ్ ఎస్ గా నియమితులైన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాతో సన్మానించిన పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి,

# తిర్యానిలో రైతు భరోసా కార్యక్రమం



ఆసిఫాబాద్,తరంగాలు

తిర్యాని మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. ప్రభుత్వం ఐదు నుండి పది ఎకరాల లోపే రైతు భరోసా ఇవ్వాలని సూచించారు. అలాగే తిర్యాని మండలంలో ఖరీఫ్ మాత్రమే సాగవుతుందని రబ్బిలోకు రైతులకు రైతు భరోసా డబ్బులు చెల్లించాలని తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



ఆసిఫాబాద్, తరంగాలు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్ లో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు రహమాన్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని, వృత్తి నైపుణ్య శిక్షణలు ఇప్పించాలని కోరారు. ముందుగా వారు అకాడమీ చైర్మన్ కు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.

# దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

**-విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ.**

**-ఏ ఐ ఎస్ యఫ్,పి డి ఎస్ యూ,ఎస్ యఫ్ ఐ,యన్ ఎస్ యూ ఐ,యూ ఎస్ యఫ్ ఐ,**




. తరంగాలు/హన్మకొండ ప్రతినిధి:

ఏ ఐ ఎస్ యఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశంలో విద్యా రంగం పట్ల పరీక్షల నిర్వహణ పట్ల పేపర్ లీకేజీల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ "జులై 4న కెజి టూ పిజి దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్" ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ విద్యార్థి లోకానికి పిలుపునిచ్చింది. బుధవారం హన్మకొండలోని బాలసముద్రంలో గల ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆఫీస్ లో విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బాషయిన సంతోష్, పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహా రావు,ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు డి.రంజిత్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు పల్లకొండ సతీష్, యు.ఎస్.ఎఫ్.ఐ. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రాజేష్ లు మాట్లాడుతూ నీట్, యూజీసీ నెట్ పరీక్ష పేపర్ల లీకేజీ వలన నష్టపోయి ఆందోళన చెందుతున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు పూర్తిస్థాయి భరోసా కల్పించడంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది రాసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వామే బాధ్యత వహించాలని, పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, నేషనల్ టెస్ట్ ఏజెన్సీ ఎన్.టి.ఏ ను రద్దు చేయాలని, పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీకేజీ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. నీట్, యుజిసి నెట్ పేపర్ లీకేజీ కి ఘటనను నిరసిస్తూ జూలై 4న విద్యార్థి సంఘాలు ఇచ్చిన కేజీ టు పీజీ దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యావేత్తలు మేధావులు ,విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.ఎస్. ఎఫ్. జిల్లా అధ్యక్షులు ఊటుకూరి ప్రణీత్ గౌడ్, కసర బోయిన రవితేజ, శ్రీపతి వినయ్, కుక్కల కుమార్, వేల్పుల చరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు మహేష్, ముషరాఫ్, రమేష్, యుఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# వివిధ భాషల్లోకి.. గీతాంజలి మళ్లీ వచ్చింది

రాజోలు భామ అంజలికి తెలుగు, తమిళ భాషల్లో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ భామ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది . హార్రర్ జోనర్‌లో వచ్చిన ఈ చిత్రానికి శివతుర్లపాటి దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కాగా.. బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. మరోవైపు ఓటీటీ ఎ÷–లాట్‌ఫాంలో కూడా సందడి చేస్తోంది. ప్రస్తుతం పాపులర్ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫాం ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా ఈ సినిమాను మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు దగ్గర చేసేందుకు మరిన్ని భాషల్లో అందుబాటులోకి తీసుకొచ్చారు మేకర్స్. గీతాంజలి మళ్లీ వచ్చింది ఇక అమెజాన్ ప్రైమ్ వీడియోలో తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో వీక్షించే అవకాశం వచ్చేసింది. ఇక హిందీలో కూడా విడుదలయ్యే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు మూవీ లవర్స్. మరి ప్రైమ్‌లో ఈ సినిమా ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందనేది చూడాలి. ఈ మూవీలో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, సత్య, షకలక శంకర్, అలీ, బ్రహ్మాజీ, రవి శంకర్, రాహుల్ మాధవ్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీని ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ తెరకెక్కించారు. అంజలి ఇటీవలే విశ్వక్ సేన్‌తో కలిసి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో మెరిసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం శంకర్ డైరెక్షన్‌లో రాంచరణ్ హీరోగా ఆర్‌సీ 15గా తెరకెక్కుతున్న గేమ్ ఛేంజర్‌లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది అంజలి.



# అలాంటి వారిని ఉరి తీయాలి.. రాశిఖన్నా డిమాండ్

అందాల భామలు సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే.. సోషల్ మీడియాలో సమాజంలో జరిగే సంఘటనల పైన కూడా స్పందిస్తూ ఉంటారు. తాజాగా హాట్ బ్యూటీ రాశి ఖన్నా కూడా సోషల్ మీడియాలో ఇలాంటి ఘటన పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి పరిచయమైంది ఈ చిన్నది. తొలి సినిమాతోనే మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. బబ్లీ లుక్స్ తో ఆకట్టుకుంది రాశి ఖన్నా ఆతర్వాత వరుసగా సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. రాశి ఖన్నా కాంట్రవర్సిలకు చాలా దూరంగా ఉంటుంది. ఇప్పటివరకు ఈ అమ్మడు ఎలాంటి విమర్శల్లో తలదూర్చలేదు. సోషల్ మీడియాలో రాశి ఖన్నా చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా దేశవ్యాప్తంగా ఉన్న చట్టాలను మార్చేసింది కేంద్ర ప్రభుత్వం.. ముఖ్యంగా మహిళలపై అఘాయిత్యాలకు పాలుపడే వారికి కూడా కఠిన శిక్షలు విధించనున్నారు. మైనర్ మీద అత్యాచారం చేసే వారికి ఉరి శిక్ష, గ్యాంగ్ రేప్ చేసిన వారికి 20 ఏళ్ల జైలు శిక్ష.. విధించనున్నారు. వీటిపై ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఒక్క విషయంలో మాత్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. సెలబ్రిటీలు కూడా ఇదే అంశంపై కామెంట్స్ చేయడంతో అది కాస్త వైరల్‌గా మారింది. ఇంతకు నెటిజనులు, సెలబ్రిటీలు.. అసంతృప్తి వ్యక్తం చేస్తోన్న అంశం ఏదంటే.. గ్యాంగ్ రేప్ నిందితులకు విధించే శిక్షల అంశం. దీనిపై చాలా మంది అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.




# వెంకటేశ్‌తో రొమాన్స్ చేయనున్న మీనాక్షి

టాలీవుడ్ సీనియర్ నటుడు విక్టరీ వెంకటేశ్ స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో ఓ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 చిత్రాలు మంచి విజయాలను అందుకున్నాయి. దీంతో వీరిద్దరి కాంబినేషన్‌లో మరో చిత్రం రాబోతుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ చిత్రం కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానుంది. ఈ సినిమా పూజ కార్యక్రమాలు జరుపుకుంటుండగా.. మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ ప్రాజెక్ట్‌లో కథానాయికలుగా మీనాక్షి చౌదరితో పాటు ఐశ్వర్య రాజేష్ నటించబోతున్నట్లు చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా మీనాక్షి చౌదరితో పాటు ఐశ్వర్య రాజేష్‌ల ఫస్ట్ లుక్‌లను పంచుకుంది. ఇక ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీలో ఐశ్వర్య రాజేష్ వెంకటేశ్ భార్యగా నటించనున్నట్లు తెలుస్తుంది టాలీవుడ్ సీనియర్ నటుడు విక్టరీ వెంకటేశ్ స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో ఓ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 చిత్రాలు మంచి విజయాలను అందుకున్నాయి. దీంతో వీరిద్దరి కాంబినేషన్‌లో మరో చిత్రం రాబోతుంది.

# వెట్రిమారన్ సినిమాలో రుహానీ శర్మ

రీసెంట్ గా స్టార్ అనే తమిళ సినిమాతో హిట్ కొట్టిన కెవిన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'మాస్క్' . దిగ్గజ దర్శకుడు వెట్రిమారన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఆండ్రియా నెగెటివ్ రోల్‌లో కీలక పాత్ర పోషిస్తుండగా. హీరోయిన్‌గా రుహానీ శర్మ ను ఎంపిక చేశారు. ఈ చిత్రం ద్వారా విక్రమన్ అశోక్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ప్రస్తుతం తెలుగు, హిందీ చిత్రాల్లో బిజీగా ఉన్న రుహానీ శర్మ ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో ఓ పోస్టు చేసింది. నేను తమిళ పరిశ్రమలో అడుగు పెట్టడానికి ఇలాంటి మంచి చిత్రంలో అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొంది. తొలి చిత్రమే వెట్రీమారన్ వంటి దర్శకుడి చిత్రంలో చేయడం కలలా ఉందని తెలిపింది. ఈ సందర్భంగా షూటింగ్ స్పాట్ ఫొటోలను షేర్ చేసింది. రుహానీ శర్మ .. తెలుగునాట ఇప్పుడు ఎక్కువగా చేస్తున్న నటి ఈ ముద్దుగుమ్మనే. సుశాంత్ హీరోగా వచ్చిన చిలసౌ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ హిమాచల్ సుందరి ఆ తర్వాత హిట్ , నూటొక్క జిల్లాల అందగాడు, హర్, డర్టీ హరి వంటి చిత్రాలతో పాటు సంక్రాంతికి విడుదలైన సైంధవ్, ఆపరేషన్ వాలంటైన్ చిత్రాలలోను నటించింది. గ్లామర్ విషయంలో ఎలాంటి మోహమాటం లేని ఈ అమ్మడు హీరోయిన్ గానే చేస్తా అని మడి కట్టుకోని కూర్చోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెళ్తోన్న ఈ చిన్నది ప్రస్తుతం తెలుగులో బిజీ అర్టిస్ట్‌గా మారింది. ఆమె హీరోయిన్‌గా నటించిన శ్రీరంగనీతులు,మరో నాలుగైదు చిత్రాలు, వెబ్ సిరీస్‌లు లైన్‌లో పెట్టింది. ఇక తను చేసే పాత్రల్లో అవసరమైతే అంతకుమించి అనేలా అంగంగా ప్రదర్శనలు, ఇంటిమేట్ సన్నివేశాలలోనూ ఎలాంటి జంకు లేకుండా నటించడం ఈ అమ్మడి ప్రత్యేకత. ఇప్పటికే తన గ్లామర్ షోతో, బోల్డ్ యాక్టింగ్‌తో తనకంటూ సపరేటు అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న రుహనీ సోషల్ మిాడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. నిత్యం తను పాల్గొనే ఫొటో షూట్లతో పాటు, విహారయాత్రల ఫొటోలను, షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్రను దూరం చేస్తోంది.



# ప్రభాస్ హీరోయిన్ క్రేజ్ మాములుగా లేదుగా.



బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే.. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన సాహో సినిమాలో నటించింది ఈ చిన్నది. సుజిత్ దర్శకత్వం వహించిన ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించింది శ్రద్ధా కపూర్. ఆ తర్వాత తెలుగులో మరో సినిమా చేయలేదు శ్రద్ధా కపూర్. బాలీవుడ్ లో మాత్రం బిజీగా మారిపోయింది. అక్కడ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది శ్రద్ధా కపూర్. సినిమాలతోనే కాదు సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా శ్రద్ధా కపూర్ కు సంబందించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. శ్రద్ధా కొద్ది గంటల క్రితం ఒక వీడియోను పోస్ట్ చేసింది. ఈ ముద్దుగుమ్మ పోస్ట్ చేసిన వీడియోను ఇప్పటివరకు 8 మిలియన్ల మంది వీక్షించారు. ప్రస్తుతం, శ్రద్ధా వీడియో వైరల్ అవ్వడంతో పాటు సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ వీడియోలో శ్రద్ధా చాలా సంతోషంగా కనిపించింది. ఒక వీడియోను పోస్ట్ చేస్తూ, నటి 2024లో తాను ఇప్పటివరకు చేసిన వాటిని చూపించింది. వీడియోను పోస్ట్ చేస్తూ.. శ్రద్ధా.. '2024 సగం పూర్తయింది, ఈ సంవత్సరం ఇప్పటివరకు మీరు ఏమి చేశారో చెప్పండి.?' అంటూ రాసుకొచ్చింది. శ్రద్ధా పోస్ట్‌పై అభిమానులు కూడా స్పందిస్తున్నారు. ప్రస్తుతం ఈ అమ్మడి వీడియో తెగ వైరల్ అవుతుంది. ఇదిలా ఉంటేశ్రద్ధా తన వ్యక్తిగత జీవితం కారణంగా గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. గత కొన్ని రోజులుగా రాహుల్ మోడీతో శ్రద్ధా ప్రేమలో ఉందంటూ వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి ఫోటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది మాత్రమే కాదు, అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్‌కు కూడా శ్రద్ధ , రాహుల్ కలిసి ఎంట్రీ ఇచ్చారు. అప్పటి నుంచి వీరిద్దరి అనుబంధం గురించి చర్చ ఊపందుకుంది. ఇక శ్రద్ధ ఎప్పుడు పెళ్లి చేసుకుంటుంది.? ఈ అమ్మడు ఎప్పుడు గుడ్ న్యూస్ చెప్తుందా అని ఈగర్ గా ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్.. శ్రద్ధా సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. సోషల్ మీడియాలో కూడా ఆమెకు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఈబ్యూటీ తన అభిమానులతో టచ్‌లో ఉండటానికి ఎప్పుడూ తన ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంది. నటి పోస్ట్‌లపై అభిమానులు లైక్స్, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**